# సూర్య

www.suryaa.com

18వ వసంతంలోకి...






గురువారం 23, జనవరి 2025 8 పేజీలు


## బాలికల చదువుపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

### ప్రతిష్టాత్మకంగా బేటీ బచావో బేటీ పఢావో పథకం : జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)- బాలికల చదువు పై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.బేటీ బచావో బేటీ పఢావో పథకాన్ని ప్రారంభించి 10 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా బుధవారం పోస్టర్ల ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బేటీ బచావో బేటీ పఢావో లో ముఖ్యంగా బాలికలు ఎదుర్కొంటున్న, సమాజంలో అంతర్లీనంగా ఉన్న వివక్షను పరిష్కరించడం కోసం సిబ్బంది పని చేయాలన్నారు. ఆడపిల్లలను రక్షించడంతో పాటు లింగ-ఆధారిత అసమానతలను తొలగిస్తూ ఆడపిల్లలకు సరైన పెరుగుదల, విద్యావకాశాలు, బాలికలకు సంబంధించి మెరుగైన అభివృద్ధికి అందరూ కృషి చేయాలని కోరారు.

2వ పేజీలో...

## అర్హులైన చివరి లబ్దిదారు వరకు సంక్షేమ పథకాలు వర్తింపు

### మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



- రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుంది
- ప్రాథమిక జాబితాలో పేర్లు లేకుంటే దరఖాస్తు చేసుకోవాలి
- నేలకొండపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి పొంగులేటి





ఖమ్మం, సూర్య బ్యూరో జనవరి -22 : అర్హులైన చివరి లబ్దిదారువరకు ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు వర్తింపజేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మంత్రి నేలకొండపల్లి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసారు. నేలకొండపల్లి మండలం మోటాపురం గ్రామంలో రూ. 20.4 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను, 20 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి, పైనంపల్లి గ్రామంలో 20 లక్షలతో, అప్పల నరసింహాపురంలో 30 లక్షలతో, కట్టుకాచారంలో 20 లక్షలతో నిర్మించిన రోడ్లకు ప్రారంభోత్సవాలు చేసారు. కోరట్లగూడెంలో 15 లక్షలతో, కోనాయి గూడెంలో 20 లక్షలతో, కొంగర గ్రామంలో 15 లక్షలతో, బుద్ధారం గ్రామంలో 20 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, గ్రామంలో చేసుకున్న శంకుస్థాపనలతో కలిపి సిసి రోడ్ల పనులు పూర్తయ్యాయని, గ్రామ పంచాయతీ భవనం ప్రారంభించుకున్నా మని, ఇంకా ఒకటి, రెండు రోడ్లు ఉన్నా మంజూరు చేసుకొని పూర్తి చేసుకుందామని అన్నారు.

2లో

## ఆందోళన చెందొద్దు.. అర్హులకు సంక్షేమ పథకాలు అందిస్తాం




- అర్హులను లబ్ధిదారుల జాబితాలో చేర్చండి
- స్వీకరించిన దరఖాస్తులకు త్వరితగతిన సర్వే పూర్తి చేయాలి
- పొరపాట్లను సరిచేసి పూర్తి జీబితాను తక్షణమే ప్రకటించండి
- గ్రామ సభలో అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కూనంనేని



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకొని అర్హుల జాబితాలో పేర్లు నమోదికాని లబ్ధిదారులు ఆందోళన చెందొద్దని అర్హులైన ప్రతి పేద కుంటుంబాని ఇందిరమ్మ ఇండ్లు, తెల్ల రేషన్ కార్డులు, ఇతర సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. నియోజకవర్గ పరిధిలో రెండోరోజు బుధవారం నిర్వహించిన వార్డు, గ్రామసభల్లో అయన పాల్గొని లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియని పర్యవేక్షించారు. ఈ సందర్బంగా కూనంనేని అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజాపాల గ్రామసభల్లో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులపై సర్వే నిర్వహించిన అధికారులు అర్హుల జాబితాను ప్రకటించారని, పూర్తిస్థాయిలో జాబితాలో అర్హులను చేర్చకపోవడంతో ఆందోళనకు గురిఅవుతున్నారన్నారు.

2లో

## ఇల్లందు పురపాలకంలో మిగిలిన అభివృద్ధి పనులను పూర్తి చేస్తాం



- ఐదేళ్లు కష్టపడ్డారంటూ కౌన్సిల్ సభ్యులకు మంత్రి కితాబు
- చైర్మన్ దమ్మాలపాటిని ప్రత్యేకంగా అభినందించిన మంత్రి పొంగులేటి
- పదవీకాలం ముగిస్తున్నందున సభ్యులను శాలువాలతో సత్కరించిన పొంగులేటి



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)- కాంగ్రెస్ ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో మిగిలిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇల్లందు మున్సిపల్ పాలకవర్గం పదవీకాలం మరో నాలుగు రోజుల్లో ముగిస్తున్నందున ఏర్పాటుచేసిన అభినందన సభలో ఆయన మాట్లాడారు. పట్టణంలోని 24 వార్డుల్లో కౌన్సిలర్లు ఐదు సంవత్సరాల పాటు ప్రజాసేవలో నిమగ్నమైనందున వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు ఏమైనా అభివృద్ధి పనులు నిలిచినట్లయితే వెంటనే అధికారులతో చెప్పి పూర్తి చేయిస్తానని మాట ఇచ్చారు. ఈ సందర్భంగా పక్కనే ఉన్న జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ కు పనులు పూర్తి చేయాలంటూ ఆజ్ఞలు జారీ చేశారు. ఇప్పటివరకు ప్రజల్లో మంచి పేరు సంపాదించుకున్న కౌన్సిలర్లు అందరూ వచ్చే ఎన్నికల్లో పోటీ చేసి గెలవాలని ఆకాంక్షించారు.

2లో

## అర్హత లేనివారిని ఎలా గుర్తించారు..

టెంట్లు పడేసిన గుండ్రాతిమడుగు గ్రామస్తులు



2లో

# ఇల్లందు పురపాలకంలో మిగిలిన అభివృద్ధి పనులను పూర్తి చేస్తాం

మొదటి పేజీ తరువాయి



పట్టణ ప్రజలు కోరుతున్న విధంగా 76 జీవోను అమలుపరిచి ప్రజలకు న్యాయం చేస్తామని అన్నారు. ఐదేళ్ల కాలంలో ఇల్లందు మున్సిపాలిటీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఆకర్షించి అనేక బహుమతులు సాధించడం ఆనందంగా ఉందని అన్నారు. రాబోవు కాలంలో కూడా ఇదే విధంగా పాలకవర్గం, అధికారులు సమిష్టి కృషితో పనిచేసి ఇతర మున్సిపాలిటీలకు ఆదర్శంగా ఇల్లందు మున్సిపాలిటీ నిలవాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ కౌన్సిల్ పదవీకాలం పూర్తయినప్పటికీ వార్డుల్లో అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టి అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు లు రాణి వారు దిగులు చెందవద్దని, ప్రస్తుతం వార్డుల్లో నిర్వహిస్తున్న గ్రామ సభల్లో దరఖాస్తు సమర్పించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

### ఐదేళ్లు అహర్నిశలు కష్టపడి పురపాలకాన్ని తీర్చిదిద్దిన చైర్మన్ దమ్మాలపాటి

తమ ఐదేళ్ల పదవి కాలంలో మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు సహకారంతో ఇల్లందు మున్సిపాలిటీ కీర్తిని జిల్లా, రాష్ట్ర, కేంద్ర స్థాయిలో ముందుకు తీసుకువెళ్లామని సభలో పలువురు కౌన్సిలర్లు పేర్కొన్నారు. మా ఈ ప్రయత్నంలో మున్సిపల్ అధికారులు, పారిశుద్ధ కార్మికులు, ప్రజలు కూడా భాగస్వాములయ్యారని వారికి చేతులెత్తి నమస్కరిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఒకటవ వార్డు కౌన్సిలర్ వారా రవి మాట్లాడుతూ తన వార్డులో సిమెంట్ రోడ్ల మిగిలిపోయిందని మంత్రి వెంటనే రోడ్లకు కావలసిన నిధులను మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా రెండవ వార్డ్ కౌన్సిలర్ కటకం పద్మావతి మాట్లాడుతూ నేను లేవక ముందే చైర్మన్ తన వార్డుకు వచ్చి సమస్యలను తెలుసుకుంటారని, కాకపోతే స్మశాన వాటికకు వెళ్లే బ్రిడ్జి నిర్మాణం ఇంకా పూర్తి కాలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా కొంతమంది కౌన్సిలర్లు మాట్లాడుతూ ఉదయం లేవగానే భగవంతుని తర్వాత శీనన్న ఫోటోనే చూసి తాము దండం పెట్టుకుంటామని అన్నారు. 24 అవార్డు కౌన్సిలర్ వాంకుడోత్ తార మాట్లాడుతూ తనకు మరోసారి కౌన్సిలర్ గా చేయాలని ఆశగా ఉందని, కాబట్టి వచ్చే ఎన్నికల్లో టికెట్ ఇవ్వాలని శీనన్నను వేడుకుంది.

### ఇల్లందు ను అభివృద్ధి చేసింది శీనన్న, కనకన్న నే చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు

ఇల్లందు పట్టణం అభివృద్ధి పథంలో దూసుకొని పోయి, జిల్లా, రాష్ట్ర, కేంద్ర స్థాయిలో ప్రశంశలను పొందిందంటే అది రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్య కృషి ఫలితమేనని మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు అన్నారు. మున్సిపల్ ఆదాయాన్ని పెంచేందుకు అనేక కోణాల్లో ప్రయత్నించామని ఇందులో భాగంగా 43 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించి షాపింగ్ కాంప్లెక్స్ లు, పార్కులు నిర్మించినట్లు చెప్పారు. సీతారామ టాకీస్ పక్కన ఉన్న సుమారు అర ఎకరం ప్రభుత్వ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి వీధి వ్యాపారులకు జీవనభృతిని కల్పించామని, తద్వారా వచ్చే అద్దెలతో ఆదాయం పెరిగిందని అన్నారు. అదేవిధంగా నిర్మాణం పూర్తి చేసుకున్న మోడల్ మార్కెట్ లో 192 గదులను, జగదంబ సెంటర్లోని షాపింగ్ కాంప్లెక్స్ గదులను వ్యాపారస్తులకు కేటాయించవలసి ఉందని, వీటి ద్వారా వచ్చే ఆదాయాన్ని సిబ్బంది జీతభత్యాలకు ఉపయోగిస్తామని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు నూటికి నూరు శాతం జీతాలను పెంచామని, పట్టణంలో మంచినీటి కొరత లేకుండా అధిక నీటిని సరఫరా చేయగలుగుతున్నామని అన్నారు, హరితహారంలో భాగంగా 13 ఎకరాల్లో చిట్టడివి నీ పెంచి వాతావరణ కాలుష్యాన్ని నివారించినట్లు చెప్పారు. అదేవిధంగా బుగ్గ వాగు 3.5 కిలోమీటర్ల ప్రక్షాళన కార్యక్రమాన్ని రూ 16 లక్షల వ్యయంతో పూర్తి చేశామని అన్నారు. మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్ మాట్లాడుతూ మున్సిపాలిటీకి చెందిన స్థిర, చర ఆస్తుల వివరాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు,జిల్లా కలెక్టర్ వి పాటిల్, ఎస్పీ, ఐ టి డి ఏ పిఓ, ఐ డి సి చైర్మన్, వైస్ చైర్మన్ ఎస్డీ జానీ పాషా 22 వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# అర్హులైన చివరి లబ్ధిదారు వరకు సంక్షేమ పథకాలు వర్తింపు



మొదటి పేజీ తరువాయి

జనవరి 26 నుంచి ప్రభుత్వం అమలు చేసే 4 నూతన కార్యక్రమాలకు సంబంధించి గ్రామసభ కూడా జరిగిందని, పేర్లు రాని వాళ్ళు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి, మంగళవారం దరఖాస్తులు చేసుకున్న వారిలో అర్హులు ఉన్నా ప్రభుత్వం పథకాలు అందిస్తుందని అన్నారు. గ్రామ సభలను కొన్ని రాజకీయ పార్టీలు ప్రజలను భయాందోళనకు గురి చేసేందుకు, దృష్టి మరల్చేందుకు ప్రయత్నిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలకు మేలు చేయాలని చిత్తశుద్ధి ఉందని, ఎవరి మాటలు నమ్మవద్దని అన్నారు. పేద ప్రజలందరికీ పథకాలు అందుతాయని, ఎవరైనా పేదలు దరఖాస్తు చేసుకోకపోతే గ్రామ సభలు, ప్రజా పాలన కేంద్రాలలో దరఖాస్తులు అందించాలని అన్నారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగు తుందని, ఇందిరమ్మ ఇండ్ల మొదటి దశలో సొంత స్థలం ఉన్న వారికి అందిస్తున్నామని, తరువాత దశలలో భూమి లేని అర్హులకు ఇండ్లు మంజూరు చేసి అందిస్తామని అన్నారు. కోరట్లగూడెం గ్రామంలో 15 లక్షలతో సీసీ రోడ్లు వేసుకున్నామని, జరిగబోయే గ్రామసభ కార్యక్రమంలో ప్రజలు పాల్గొని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు ప్రాథమిక జాబితా అందిస్తారని, ఎవరైనా అర్హుల పేర్లు లేని పక్షంలో దరఖాస్తులు అందిస్తే తప్పనిసరిగా విచారించి అందజేస్తామని అన్నారు. 4 పథకాలకు సంబంధించి అధికారులు అందించే ప్రాథమిక జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే లిఖితపూర్వకంగా సమాచారం అందిస్తే విచారించి తొలగించడం జరుగుతుందని అన్నారు. అప్పల నర్సింహాపురం గ్రామంలో 30 లక్షలతో సిసి రోడ్ల నిర్మించి ప్రారంభించు కున్నామని, గ్రామంలో రాబోయే వర్షా కాలం లోపు పెండింగ్ రోడ్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తామని అన్నారు. గడిచిన సంవత్సర కాలంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రణాళిక ప్రకారం అమలు చేస్తున్నామని అన్నారు. రైతుల సంక్షేమం దిశగా రెండు లక్షల రుణమాఫీ, సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ అందించామని, జనవరి 26 నుంచి వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు 12 వేల రూపాయల రైతు భరోసా, భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి 12 వేల ఆర్థిక సహాయం, అర్హులైన పేదలకు రేషన్ కార్డులు, మొదటి విడతలో 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎం. విజయ బాబు, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఇర్రిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర రావు, ఖమ్మం రెవెన్యూ డివిజన్ అధికారి నర్సింహారావు, వ్యవసాయ శాఖ ఏడి సరిత, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ లు వాణిశ్రీ, పుష్పలత, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మండల తహసీల్దార్ మాణిక్యరావు, ఎంపిడివో ఎర్రయ్య, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాలికల చదువుపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

మొదటి పేజీ తరువాయి

బాలికల భద్రత, రక్షణ వంటి అంశాలపై ఎక్కువగా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. మునగాకు తరచూ తినడం వలన రక్తహీనతకు దూరమవుతారని, మునగ మొక్కలు నాటడం వలన చాలా ఉపయోగాలు ఉన్నాయని అన్నారు . బాల్య వివాహాల నిరోధక చట్టాలు గురించి వివరించి, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రేమ పేరుతో బాలికలు మోసపోకూడదని కోరారు. అవగాహన, ప్రేరణాత్మక, స్ఫూర్తిదాయక విషయాలపై ఇంకా అవగాహన కార్యక్రమాలను ప్రారంభించి మార్చి 8వ తేదీ వరకు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనీనా, బాలల సంరక్షణ అధికారి హరి కుమారి, మహిళా సాధికారత కో–ఆర్డినేటర్ సంతోష రూప, టిఎస్ డబ్లుఆర్జేసి విద్యార్థినులు, భారతి, మాధవి మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ జాహేద, సాహితీ, అకౌంటెంట్ ప్రియాంక, స్వాతి, మౌనిక పాల్గొన్నారు.

## ఆందోళన చెందొద్దు..అర్హులకు సంక్షేమ పథకాలు అందిస్తాం

మొదటి పేజీ తరువాయి



గ్రామసభల్లో కొత్తగా స్వీకరించిన దరఖాస్తులకు తక్షణమే సర్వే చేపట్టి పూర్తి స్థాయిలో జాబితాను సిద్ధం చేసి ప్రకటించాలని అధికారులకు సూచించారు. ప్రకటించిన అర్హుల జాబితాలో జగిరిన పొరపాట్లను సరిచేయాలని సూచించారు. ఏ ఒక్క అర్హుడికి అన్యాయం జరిగినా ఉపేక్షించేదిలేదని, వివాదాలు లేని జాబితాను సిద్ధంచేసి ప్రజల ముందుంచే భాధ్యత అధికారయంత్రంగంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, తహసీల్దార్ పుల్లయ్య, మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి, రెవిన్యూ, మున్సిపల్ శాఖ అధికారులు, కౌన్సిలర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అర్హత లేనివారిని ఎలా గుర్తించారు



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)** భూమి వున్నవారిని,గ్రామంలో లేనివారిని,ఉపాధి పనికి పోనివారిని ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల లబ్దిదారుల ఎలా గుర్తించారని ఆగ్రహించిన గుండ్రాతిమడుగు గ్రామ ప్రజలు గ్రామసభ కోసం వేసిన టెంట్లను పడేసారు.ప్రభుత్వం ఎంతో ప్రతిష్ట్మకంగా చేపట్టిన 4రకాల సంక్షేమ పథకాలు లబ్దిదారుల ఎంపిక ప్రక్రియలో బాగంగా బుదవారం గ్రామసభలను అమ్మపాలెం, అంజనాపురం, లక్ష్మీపురం, గోపవరం, కొండవనమాల, మల్లుపల్లి, పెద్దమునగాల, గుండ్రాతిమడుగు, బోడియతండా గ్రామాలలో నిర్వహించారు.ప్రత్యేకాధికారుల సమక్షంలో జరిగే గ్రామసభలో పథకాలకు అర్హత వున్న లబ్దిదారుల వివరాలు చవివే క్రమంలో గుండ్రాతిమడుగు గ్రామ ప్రజలు అడ్డుకున్నారు.ప్రత్యేక అధికారిగా ఉన్న బాలాజీ నీ నిలదీశారు.ఇండ్లు లేని నిరుపేదల పేర్లు జాబితాలో ఎందుకు రాలేదు,ఇందిర ఆత్మీయ భరోసా పథకంలో ప్రభుత్వం పెట్టిన నిబంధనలు లోబడి ఉన్న తమ పేర్లు జాబితాలో లేవని ఎవరు సెలక్షన్ చేసారు,గ్రామంలో సర్వే సక్రమంగా చేయక అర్హత వున్నవారికి జాబితాలో పేర్లు రాకుండా ,గ్రామంలో లేనివారినీ గుర్తించారని ఆగ్రహించిన గ్రామస్తులు గ్రామసభ కొరకు ఏర్పాటు చేసిన టెంట్లు ను కూల్చివేశారు.విషయం తెలిసిన ఎంపీడీఓ రోజరాణి, ఎస్సైగ్రామస్తులను వారించి ప్రజలకు నచ్చ చెప్పి దరఖాస్తులు పెటుకోవాలని సూచించారు.కొంత సేపటి తరువాత యదావిధిగా గ్రామసభను కొనసాగించారు.పలు గ్రామాలలో నిర్వహించిన గ్రామ సభ లో వివిధ పార్టీలకు చెందిన నాయకులు రాజకీయ లబ్ధి కోసం చేసే విధంగా గ్రామ సభలు వున్నాయని,గత ప్రభుత్వంలో రుణమాఫీ అయిన వారికి మళ్ళీ రుణమాఫీ వచ్చిందని,రెండు లక్షల రుణమాఫీ కానీ రైతులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తుచేశారు.అర్హత వున్నవారికి నష్టం జరుగ కుండా నిష్పక్షపాతంగా లబ్ధి దారులను గుర్తించాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల పేరుతో రాజకీయ లబ్ధి కోసం ప్రజలను మభ్యపెడుతూ%శీ%దని ఆరోపించారు.పథకాల కోసం దరఖాస్తు చేసిన ప్రతి దరఖాస్తును పరిశీలించి లిస్ట్ తయారు చేశామని చెప్పిన అధికారులు అర్హత వున్న వారి పేర్లు జాబితాలో ఎందుకు రాలేదని అధికారుల నిర్లక్ష్యం వల్లే నష్టం వస్తుందని ఆరోపించారు.ఇకనైనా జాగ్రత్తలు తీసుకోవాలనీ ప్రజలు కోరారు.

# జిల్లా పోలీస్ అధికారుల సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎస్పీ రోహిత్ రాజు



**కొత్తగూడెం , సూర్య (మేజర్ న్యూస్)–** జిల్లా పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2025 సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు అధికారులు, సిబ్బంది సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తామన్నారు. వారి సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యానారాయణ, కార్యాలయ ఏవో మంజ్య నాయక్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, హోమ్ గార్డ్సఆర్ఐ నరసింహారావు, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఉపధ్యాక్షుడు ఏశోబు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.వెంకటేశ్వర్లు, జానీమియా తదితరులు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయాలి

## కౌన్సిలర్ బండి నరసింహ





**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్)–** అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని కౌన్సిలర్ బండి నరసింహ పేర్కొన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 19వార్డులో వార్డు సభ సభను స్థానిక కౌన్సిలర్ నరసింహ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. కాగా ఈ సభలోఅర్హులైన జాబితా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు జాబితా వార్డ్ స్పెషల్ ఆఫీసర్ జాబితాను చదివి ప్రజలకు తెలియజేసారు. అనంతరం నరసింహ మాట్లాడుతూ ఇల్లు లేని పేదలకు ,రేషన్ కార్డు లేని వారికి మంజూరు చేసి సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని అధికారులను కోరారు. ప్రతి సంక్షేమ పథకం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పారదర్శంగా ఎంపిక చేసి లబ్ధిదారులకు అందజేయాలన్నారు.మొక్కుబడిగా కార్యక్రమాలు కాకుండా నిరంతరం చర్యలు చేపట్టి అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అరులైన అందరికీ వర్తింపజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేశాంజన్ స్వామి, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ వాట్ ఆఫీసర్, మున్సిపల్ సిబ్బంది వార్డు ప్రజలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయాలి- బండారి





**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)–** అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయాలని కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి అన్నారు. బుధవారం 35 వార్డులో వార్డు సభ సభకు స్థానిక కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అర్హులైన జాబితా రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇల్లు జాబితా వార్డ్ స్పెషల్ ఆఫీసర్ జాబితాను చదివి ప్రజలకు తెలియజేసారు. ఈ సందర్భంగా బండారి మాట్లాడుతూ ఇల్లు లేని పేదలకు ,రేషన్ కార్డు లేని వారికి మంజూరు చేసి సంక్షేమ పథకాలు వర్తింపజేయాలన్నారు. ప్రతి సంక్షేమ పథకం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పారదర్శంగా ప్రభుత్వ ఎంపిక చేసి లబ్ధిదారులకు అందజేయాలని బండారి కోరారు.మొక్కుబడిగా కార్యక్రమాలు కాకుండా నిరంతరం చర్యలు చేపట్టి అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అరులైన అందరికీ వర్తింపజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ స్పెషలాఫీసర్ రవీందర్, వార్డ్ ఆఫీసర్ హరికృష్ణ, సీనియర్ అసిస్టెంట్ డి వెంకటేశ్వర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కడప నవీన్, రాకేష్, రజిత,రమాదేవి, సమైక్య అధ్యక్షురాలు మునిగ సుజాత ఆర్పి రాజలక్ష్మి, రూప బండారి, సృజన అంగన్వా టీచర్లు జ్యోతి, సుభద్ర, షబానా, మరియు రజనీకాంత్, రాజు, తిరుపతి, మోహన్,జానీ, టోల్లు ,డింపుల్,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# గందరగోళంగా మారిన బాలాజీ నగర్ గ్రామసభ





**ఇల్లందు టౌన్, సూర్య( మేజర్ న్యూస్) –** ఇల్లందు మండలంలోని బాలాజీ నగర్ జిపి కార్యాలయంలో బుధవారం నిర్వహించిన గ్రామ సభలలో స్థలం ఉన్నవారు 80 మంది గా ఇల్లు స్థలం లేని వారు 354 మంది గా లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారని బాలాజీ నగర్ సెక్రటరీ రాజు వారి పేర్లను చదివి వినిపించారు. దీంతో పేర్లు రానివారు ఆవేదనతో అలజడి సృష్టించారు. ఇల్లు స్థలం లేని వారు తమ పేర్లను ఎందుకు లిస్టులో చేర్చలేదని మిగతా వాటిని ఎలా చేర్చారని ప్రజలు లబ్ధిదారులు మాజీ ఇల్లందు వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్ కుమార్, తదితరులు ఎమ్మార్వో కోట రవికుమార్, బాలాజీ నగర్ స్పెషల్ ఆఫీసర్ డిటి కిషోర్, బాలాజీ నగర్ సెక్రటరీ రాజు తదితర అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించి గందరగోళం సృష్టించారు. స్పందించిన ఎమ్మార్వో కోట రవికుమార్ మాట్లాడుతూ లిస్టులో ఎవరికైతే ఇందిరమ్మ ఇల్లు,పెన్షన్, ఇందిరమ్మ ఆత్మీయ ఇండ్లు, రేషన్ కార్డులు పేర్లురాలేదో అలాంటి వారు మళ్ళి దరఖా చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే చాలాసార్లు దరఖాస్తు చేసుకొని ఉండగా మళ్లీ దరఖాస్తు చేసుకోవడం ఏమిటని ప్రజలు అధికారులను నిలదీస్తూ పైపైకి రావడంతో అధికారులు గ్రామ సభ నుంచి బాలాజీ నగర్ జీపి కార్యాలయానికి వెళ్లారు. దీంతో గ్రామ సభ రస బసగా గందరగోళంగా మారడంతో ప్రజలు ఆవేదనను వ్యక్తం చేసుకుంటూ వెళ్లిపోయారు. ఈ గ్రామ సభలో రెవిన్యూ జూనియర్ అసిస్టెంట్ రమేష్, అగ్రికల్చర్ ఏవో బి సుమన్, బాలాజీ నగర్ కారోబార్ రాధాకృష్ణ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్, గూడా బాబురావు, కాంగ్రెస్ నాయకులు ఆర్ పోషం, మాజీ ఎంపీటీసీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి సైదులు, మాజీ వైస్ ఎంపీపీ దాస్య ప్రమోద్ కుమార్, బాలాజీ నగర్ మాజీ సర్పంచ్ పాయం స్వాతి, తురక సావిత్రి, అక్కి ప్రవీణ్, బియ్యాని సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

## పేర్లు రాని వారి గురించి ప్రశ్నిస్తే అరెస్టా- మాజీ వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్ కుమార్

బాలాజీనగర్‌లో జరిగిన ప్రజా పాలన గ్రామసభల్లో ఇళ్లు స్థలం లేని స్థలం ఉండి ఇండ్లు లేని వారు పేర్లు లేకపోవడంతో అధికారులను ప్రశ్నించినందుకు సెక్రటరీ రాజు ద్వారా ఫిర్యాదు చేయించి పోలీసుల ద్వారా అరెస్టు చేయించడం సమంజసమేనా అని ఇల్లందు మాజీ వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్ కుమార్ ప్రశ్నించారు.లబ్ధిదారులందరు ఒకేసారి దరఖాస్తు చేసుకోగా కొందరివి తీసేయడం మరికొందరి చేర్చడం కరెక్టు కాదని ఆయన అన్నారు. తప్పుల తడకగా గ్రామ సర్వేలు జరిగాయన్నారు. పోలీసులు అరెస్టు చేసినంత మాత్రాన ప్రశ్నించడం మానుకోమన్నారు.ఎప్పుడు ప్రజల తోటే ప్రజల పక్షాన్నే ఉంటానని ప్రజల కోసమే మాట్లాడుతానని ఆయన తెలిపారు.

# గ్రామసభలో పేర్లు రాని వారు మళ్ళి దరఖాస్తు చేసుకోండి

## ఎమ్మెల్యే కోరం కనకయ్య





**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** ప్రజా పాలన గ్రామ సభలో నమోదు కాని పేర్లు రాని లబ్ధిదారులు మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని అర్హులైన వారికి తప్పకుండా న్యాయం జరుగుతుందని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. బుధవారం మండలంలోని బాలాజీ నగర్ జిపి లో నిర్వహించిన గ్రామసభలో శాసనసభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతూ గ్రామ సభలో ఎవరికైతే పేర్లు రాలేదు వారు అధైర్య పడవద్దని ఆందోళనకు అలజడికి గురి కావద్దని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో పేదవారికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. శాసనసభ ఎన్నికలలో ఆనాడు కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో అన్నిటినీ పూర్తి చేస్తామని, అన్నిటినీ ఒకేసారి ఎవరు పూర్తి చేయలేరని క్రమానుగతంగా ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటామని ఆయన అన్నారు. ఇప్పటికే 70 శాతం అమలుపరిచిన సంక్షేమ పథకాలు మరి కొంత వ్యవధిలోనే మిగతా హామీలు నెరవేరుస్తామని తెలిపారు. ఈ గ్రామ సభలో నూతన రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను నెరవేర్చేందుకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల పేర్లను తెలియపరిచేందుకు ఈ గ్రామ సభలను ఏర్పాటు చేశామని, అర్హులైన లబ్ధిదారులు పేర్లు రాకపోతే మల దరఖాస్తు చేసుకోవచ్చని ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి ఎంక్వయిరీ చేసి న్యాయం జరిగేటట్టు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కోట రవికుమార్, బాలాజీ నగర్ స్పెషల్ ఆఫీసర్ డిటి కిషోర్, సెక్రటరీ రాజు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి సైదులు, నాయకులు గూడా బాబురావు, ఆర్ పోశం, మాజీ ఎంపిటిసి దాస్యం ప్రమోద్ కుమార్, అగ్రికల్చర్ ఏఈ సుమన్ రాధాకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరానగర్ గ్రామపంచాయతీ లో ఇందిరమ్మ ఇళ్లకు ఫారెస్ట్ అడ్డంకులు తొలగించాలి : వ్యవసాయకార్మిక సంఘం





**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** ఇందిరానగర్ లో బుధవారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో వ్యవసాయకార్మిక సంఘ నేతలు మాట్లాడుతూ గ్రామ సభలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరగాలంటే ఫారెస్ట్ అనుమతులు కావాలని చెప్పడం సరికాదని ఫారెస్ట్ అడ్డంకులు తొలగించి అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వాలని సిపిఎం,వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఇందిరానగర్ గ్రామపంచాయతీ గ్రామ సభను పంచాయతీ పరిధిలో కాకుండా ఇల్లందు మున్సిపాలిటీ పరిధి అయిన మార్కెట్ యర్డు నందు నిర్వహించడం పై వారు అభ్యంతరం వ్యక్తం చేసారు. ఈ విధంగా నిర్వహించిన అధికారులపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.గ్రామ సభ ప్రకటించిన విధంగా గ్రామపంచాయతీ వద్ద కాకుండా మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిచడం పీసా చట్టాన్ని అగౌరపరచడం అని అన్నారు.స్థలం లేదనే పేరుతో ఈ విధంగా చేస్తే రేపు స్థలం లేదనే పేరుతో ఇందిరమ్మ ఇళ్ళు కూడా నిర్మిచడానికి కారణంగా మారుతుందని అన్నారు. దీని పైన లబ్ధిదారులు గ్రామపంచాయతీ ఎదుట నిరసన వ్యక్తం చేసి దరఖాస్తులను మూసి ఉన్న గ్రామపంచాయతీ కార్యాలయ తలుపుకి పెట్టారు.పంచాయతిలో ప్రకటించిన పేర్లలో ఉపాధి హామీ పనులు కల్పించక పోవడం వలన పని దినాలు లేక ఇందిరమ్మ ఆత్మీయ బరోసా లో చాలా తక్కువవుగా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని, ఉపాధి పనితో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి వ్యవసాయ కూలికి ఆత్మీయ భరోసాను వర్తింప చేయాలనీ కోరారు. ప్రజాపాలన లో దరఖాస్తు చేసుకున్న వారికీ రేషన్ కార్డులు రాలేదని సర్వే జరిపి రేషన్ కార్డులను అర్హులైన వారికీ ఇచ్చే విధంగా చొరవ చూపాలని అన్నారు. గ్రామ సభను అర్బటంగా మొక్కుబడిగా జరిపారని కనీసం ప్రజలు అడిగిన ప్రశ్నలకు కూడా అధికారులు సమాదానాలు చెప్పకుండా పేర్లు చదివి గ్రామ సభను ముగించారని అన్నారు.దాదాపు 70 సంవత్సరాలు పైగా ఈ పంచాయతీ పరిధిలో ఉన్నావారికి ఫారెస్ట్ అడ్డంకులు తొలగించి గ్రామపంచాయతీ ని ఫారెస్ట్ నుండి వేరు చేసి ప్లేన్ ఏరియాగా గ్రామ సభలో తీర్మానం చేయాలనీ కోరినప్పటికీ అధికారులు పట్టించుకోలేదని తక్షణం ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేసారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రం ను ఎమ్మెల్యే కోరం కనకయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమం లో సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం, టాగ్స్ నాయకులు, అబ్దుల్ నబి, ఆలేటి కిరణ్, కొడెం బోస్, ఎండీ అబ్బాస్, సోమ సుజాత, వజ్జ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభల్లో గందరగోళం

## -రెండవ రోజు పోటెత్తిన దరఖాస్తుదారులు

## పెనుబల్లి మండలంలో రెండవ రోజు 3721 దరఖాస్తులు





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

పెనుబల్లి మండలంలో రెండవ రోజు 11 గ్రామాలలోగ్రామ సభలను అధికారులు నిర్వహించారు. ఉదయం కొత్తలంక పల్లి, మండల పాడు, పాత కుప్పనకుంట్ల, పెనుబల్లి, కరాలపాడు, మధ్యాహ్నం కుంద్రుపాడు, కొత్త కారాయి గూడెం, లంకపల్లి, పార్ధసారథి పురం, రామచంద్రరావు బంజర్, తాళ్లపెంట గ్రామాల్లో ప్రత్యేక అధికారులు గ్రామసభ నిర్వహించి నాలుగు పథకాల దరఖాస్తులను స్వీకరించారు. రామచంద్రరావు బంజర్, పాత కుప్పినకుట్ల గ్రామాల్లో గ్రామసభలు రసాభాసగా మారాయి. రామచంద్ర రావు బంజర్, పాత కుప్పెనకుంట్ల గ్రామాల్లో సర్వే నిర్వఎించిన అనంతరం పూర్తి అర్హులమైన తమకు ఇంద్రమ్మ ఇల్లు, రేషన్ కార్డులు లిస్టులో తమ పేరు లేదని దరఖాస్తుదారులు వాగ్వాదానికి దిగారు. జాబితాలో అనర్హులకు చోటు దక్కిందని అర్హులైన తమకు చోటు దక్క లేదని అధికారులను నిలదీశారు. రామచంద్రరావు బంజర గ్రామంలో జాబితాలోని పేర్లు చదవి వినిపించాలని గ్రామ సభలో ప్రజలు పట్టు పట్టారు. అధికారులు అందుకు నిరాకరించడంతో వారి మధ్య వాగ్యవాదం చోటుచేసుకుంది. సర్వే పారదర్శకంగా జరగలేదని సర్వే సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించి సర్వే నిర్వహించడంతో మంజూరు జాబితాలో తమ పేర్లు నమోదు కాలేదని ఆరోపించారు. పాత కుప్పెన కుంట్లలో ఎస్సై వెంకటేష్, రామచంద్ర రావు బంజర్ లో ఏఎస్ఐ సత్యనారాయణ పరిస్థితి చక్కదిద్దడంతో గ్రామ సభలు సజావుగా సాగాయి. దరఖాస్తుదారులు గ్రామసభలకి భారీగా తరలివచ్చి దరఖాసు_్తలను సమర్పించారు. పెనుబల్లి మండలంలో రెండవ రోజు మొత్తం 37 21 దరఖాస్తులు అందాయి. ఇందిరమ్మ ఇళ్ళకి 1255, రేషన్ కార్డు1055, భరోసా251, ఆత్మీయ భరోసా కి 1160 దరఖాస్తులు అందజేశారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి నాలుగు పథకాలు ఇవ్వాలి

## భూమిలేని పేదలందరికీ ఆత్మీయ భరోసా అందాలి.

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా భూమిలేని పేదలందరికీ వర్తింపజేయాలని సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు చేశారు.



పెనుబల్లి మండలంలో మండాలపాడు గ్రామసభలో అధికారులు నిలదీసిన గ్రామ ప్రజలు అర్హులైన వారిని విస్మరించి భూములు ఉన్నవారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నారని ఆరోపించారు. మండాలపాడు గ్రామసభలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు మాట్లాడుతూ నిజమైన కూలీలకు ఆత్మీయ భరోసా అందటం లేదని అన్నారు. ఉపాధి హామీలో పని చేస్తేనే ఆత్మీయ భరోసా అందుతుందని ప్రకటించడం సరికాదని అసలు నిజమైన కూలీలు ఉపాధి హామీలో పని చేయటానికి పోతే 120',200 రూపాయలు పడితే కూలీలకు అన్యాయం జరుగుతుంది కాబట్టి రెక్కాడితే కానీ డొక్కాడని ప్రజలు చాలామంది ఉన్నారని వారికి ఆత్మీయ భరోసాలో చాలా అన్యాయం ఆరోపించారు. ఉపాధి హామీతో పని లేకుండా భూమిలేని నిరుపేదల అందరికీ కూడా ఆత్మీయ భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు భూమిలేని నిరుపేదలైనటువంటి వారందరికీ ముందుగా ఇవ్వాలని అధికారులను నిలదీశారు. ఇందిరమ్మ గృహాలలో విడుదల చేసిన లబ్ధిదారుల జాబితాలో ఎక్కువ శాతం అనార్హుల పేర్లు రావడం నిరుపేదలైన లబ్ధిదారులు అర్హులుగా ఉండి వారి పేర్లు ఇందిరమ్మ గృహాల జాబితాలో రాకపోవడం వల్ల అధికారులను లబ్ధిదారులు నిలదీశారు. కాబట్టి నిజమైన నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇళ్ళను ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా పాలన గ్రామసభలు తీరు చూస్తూ ఉంటే స్థానిక ఎన్నికల కోసం పేదల ఓట్లు దండుకోవడం కోసమే ఈ ఆశల పల్లకి వేస్తున్నట్లుగా ఉందని ఆరోపించారు.

# హెల్త్ అసిస్టెంట్ ఆత్మహత్యాయత్నం

## చికిత్స పొందుతూ మృతి చెందిన సత్తెనపల్లి రవి కుమార్




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

మండల పరిధిలోని లంకాసాగర్ పిహెచ్సి లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగి ఆత్మహత్యకు పాల్పడడంతో మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. లంక సాగర్ పి హెచ్ సి లో హెల్త్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న సత్తెనపల్లి రవికుమార్ (45) గత కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నాడు. ఒత్తిడి తట్టుకోలేక సోమవారం సాయంత్రం కలుపు మందు తాగి ఆత్మహత్య పాల్పడ్డారు. గమనించిన స్థానికులు వెంటనే ఖమ్మం వైద్యం కొరకు తరలించి మెరుగని వైద్యం కొరకు హైదరాబాద్ తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. సత్తుపల్లికి పట్టణానికి చెందిన సత్తెనపల్లి రవి పెనుబల్లి మండలంలోని లంకాసాగర్ పిహెచ్సి పరిధిలో అందరికి సుపరిచితుడు. గత కొన్ని రోజుల క్రితం సి ఆర్ పి చేసి ప్రాణాలు కాపాడిన ఉద్యోగా కలెక్టర్ చేత ప్రశంస పత్రం అందుకున్నారు. మృతుని కుటుంబంలో కొద్ది రోజుల్లో శుభకార్యం ఉండగా ఇలా జరగటం దురదృష్టకరమని వైద్యులు కిరణ్ కుమార్, లంకసాగర్ పిహెచ్సి తోటి సిబ్బంది విచారం వ్యక్తం చేసి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుడి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని వారు తెలిపారు.



# టీయూ డబ్ల్యూ జె (ఐజేయు) డైరీ ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం సూర్య బ్యూరో**

తెలంగాణ వర్కింగ్ జర్నలి స్ట్ యూనియన్ (టి యు డబ్ల్యూ జే –ఐ జే యు )డైరీ ని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ బుధవారం తన చాంబర్లో ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల కోసం, సమస్యల కోసం పోరాడుతున్న యూనియన్ పనితీరును ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రాంనారాయణ, జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు ,స్తంభాద్రి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, ఉపాధ్యక్షులు మైసా పాపారావు ,జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఉపాధ్యక్షులు మామిడాల భూపాలరావు, టీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు మైనుద్దీన్ ,నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్, జనార్ధన చారి,కళ్యాణ్, పసుపులేటి సత్యనారాయణ, మేడి రమేష్, బుర్రి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మీడియా రంగంలో " సూర్య " ప్రస్థానం భేష్

## - మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు



**ఖమ్మం రూరల్, సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా సూర్య దినపత్రిక పనిచేస్తూ మీడియా రంగంలో తనకంటూ ఓ ప్రత్యేక ప్రస్థానాన్ని కలిగి ఉందని, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు అన్నారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి పంచాయతీ పరిధిలోని మద్దులపల్లి మార్కెట్ యార్డులో 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఖమ్మం రూరల్ మండల విలేఖరి వీరకుమార్, కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా సమస్యలపై ప్రభుత్వాలకు సూచనలతో కూడిన వార్తలను పత్రికలు అందించడం ద్వారా సమస్యల పరిష్కారం జరుగుతుందన్నారు. అంతేకానీ కక్షపూరితంగానో లేకపోతే స్వలాభం కోసమో అక్షరాలను ఎక్కు పెట్టడం సరికాదన్నారు. విలేకరులు సైతం తమ మేధస్సును వినియోగించి, ప్రజల పక్షాన అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఎప్పటికప్పుడు తాజా సమాచారాన్ని అందిస్తున్న సూర్య దినపత్రిక యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. అలాగే మీడియా రంగంలో చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల సూర్య రిపోర్టర్ వెలుతురు వీర కుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్య సురేష్ నాయక్, కందుకూరి వెంకటనారాయణ, మండల నాయకులు కళ్లెం శేష్ రెడ్డి, కొక్కు రాజు తదితరులు పాల్గొన్నారు.

# సూర్య నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ

**– నూతన గా ఎన్నికైన పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ ను ఘనంగా సన్మానించిన ఎర్రగడ్డ గ్రామ ప్రజలు**



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ ను బుధవారం మండల పరిధిలోని ఎర్రగడ్డ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకోవడం జరిగింది అలాగే తమ అభిమాన నాయకుడినీ ఈ పదవికి ఎంపిక చేసిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు అనంతరం. సూర్య రిపోర్టర్ సురేష్ నూతన క్యాలెండర్ ను చావా శివరామకృష్ణ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల నాయకులు బత్తుల రాధాకృష్ణ ఆత్మ కమిటీ డైరెక్టర్ బెల్లం రమేష్, పోలే పొంగు నరసింహారావు, నాగరాజు, గుగ్గిల అంబేద్కర్, సిరిగద్దె ఉపేందర్, సైఫుద్దీన్, టేకుమట్ల బాబు,ఉన్నం నాగేశ్వరరావు,వడ్డే హరీష్, పోట్ల వరప్రసాద్, మేడ బంగారి,గుగ్గిళ కళ్ళయ్య, ఎర్రగాని లాలయ్య, కొర్లపాటి దాసు, గోవింద దశరథ , దారమల్ల వెంకటేశ్వర్లు, ఇసు మధు . చావశివరామకృష్ణ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన ఏ యం సి చైర్మన్, ఎంపీడీఓ

**కల్లూరు,జనవరి 22(సూర్య న్యూస్):**
ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంలోనూ, సమాజంలో జరుగుతున్న సమకాలిక వాస్తవా లను సేకరించి వార్తపరంగా ప్రచురించడంలో సూర్య దినపత్రిక ది ప్రత్యేకమైన శైలి అనిఏ యం సి చైర్మన్ భాగం నీరాజాదేవి ప్రభాకర్ చౌదరి అన్నారు.బుధవారం మండల పరిధి నారాయణపురం గ్రామంలో నూతన సంవత్సరం 2025 సూర్య దినపత్రిక క్యాలెండర్ ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వాలకి, ప్రజలకి వారధిగా వార్తా పత్రికలు పనిచేయాలని సూచించారు. సూర్య పత్రిక సేకరించే వార్తలతో ప్రజలకు పత్రికలపై నమ్మకం కలుగుతుందని ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా జర్నలిస్టులు పనిచేయాలని కోరారు. ప్రజలకు చేరువైన సూర్య దినపత్రిక భవిష్యత్తులో మరింత ఉన్నతంగా ఎదగాలని కోరుతున్నట్టు తెలిపారు. ఎప్పుడైతే నిస్వార్థంగా పనిచేస్తామో ప్రజలు



తప్పక ఆదరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ అంకిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నరసింహ రావు, వెంకటేశ్వరావు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ పథకాలు

**–మాజీ కౌన్సిలర్, సీనియర్ కాంగ్రెస్ నేత పాలకుర్తి**

**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**
అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అందుతాయని 21 డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు అన్నారు. బుధవారం డివిజన్లో ఇందిరమ్మ ఇల్లు, ఇంటి స్థలం, రేషన్ కార్డు తదితర సంక్షేమ పథకాలకు సంబంధించి డివిజన్ సభ స్థానిక పాకబండ బజార్ పార్క్ లో జరిగింది. స్పెషల్ ఆఫీసర్, టౌన్ ప్లానింగ్ ఏసిపి వసుంధర, వార్డ్ ఆఫీసర్ శీర ఇతర సిబ్బంది హాజరయ్యారు. డివిజన్లోని దరఖాస్తుదారుల వివరాలను సభలో చదివి వినిపించారు. అంతేగాక జాబితా లేకుండా కొత్త దరఖాస్తులను సైతం తీసుకున్నారు. ఖమ్మం ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సారథ్యంలో అర్హులందరికీ న్యాయం జరుగుతుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు మొగిలి వంశీ, ఎమ్మడి నాగ లక్ష్మి,మాధవి, జరీనా, పి.కృష్ణ,ఉపేందర్, వినయ్, ఎం. అక్షయ్ ల తదితరులు పాల్గొన్నారు.



# మండల వ్యాప్తంగా గందరగోళంగా గ్రామసభలు

**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్:**



మండలంలో రెండవ రోజు గ్రామసభలు బుధవారం వాడివేడిగా సాగాయి. ఆయా గ్రామాల్లో ప్రజలు అక్కడక్కడ నిరసన వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన ఏనుకూరు, జన్నారం, జన్నారం ఎస్టీ కాలనీ, కేసుపల్లి, మేడేపల్లి, పీకే బంజర, రేపల్లెవాడ, తిమ్మారావుపేట, ఎర్రబోడు తండా గ్రామాలలో మండల అధికారులు గ్రామ సభలు నిర్వహించారు. గ్రామసభల్లో అక్కడక్కడ అర్హులు పేర్లు లేవని అనర్హుల పేర్లు ఎక్కువగా ఉన్నాయని అధికారులను ప్రజలు నిలదీశారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోస పథకాలలో తమ పేర్లు లేవంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ జాబితాలో పేర్లు లేని వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన వారందరికీ దశలివారీగా పథకాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ గ్రామ సభలో మండల ప్రత్యేక అధికారి సాయినాథ్, మండల అభివృద్ధి అధికారి సకినాల రమేష్, తహసిల్దార్ శేషగిరిరావు, ఎంపీఓ నారాయణ, మండల వ్యవసాయ అధికారి నరసింహారావు, ఏఈఓ లహరి,ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



# మన జాగ్రత్తతో పాటు ఎదుటివారి అజాగ్రత్తను అంచనా వేయాలి

**–ఏ ఎం వి ఐ దినేష్**

**– నవభారతిలో విద్యార్థులకు అవగాహన సదస్సు**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



వాహనం నడిపేవారు తమ జాగ్రత్తతో పాటు ఎదుటివారి అజాగ్ర త్తను అంచనా వేయా లని సత్తు పల్లి సహాయ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ దినేష్ అన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా జనవరి 1 నుంచి 31 వరకు రవాణా శాఖ ఆధ్వర్యంలో "జాతీయ రోడ్డు భద్రత అవగాహన మాసో త్సవాలు" జరుగుతున్నాయి. ఈ సందర్భం పరిష్కరించుకుని బుధవారం స్థానిక నవభారత్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సహాయ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ దినేష్ మాట్లాడుతూ .. విద్యార్థులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరగడానికి కారణాలను , పరిష్కార మార్గాలను వివరించారు . రోడ్డుపై వచ్చే, పోయే వాహనాలను సరిగా గమనించక పోవడం, హెల్మెట్ లేకుండా, సెల్ఫోన్లో మాట్లాడుతూ, పరధ్యాసలో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు సిగ్నల్స్ పట్ల అవగాహన లేకపోవడం, , వాహనాలు కండిషన్ లో లేకపోవడం, మద్యం సేవించి, వేగంగా వాహనాలు నడపడం తదితర కారణాలచే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని వివరించారు. విద్యార్థులచే రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ రోడ్డు భద్రత విషయంలో బాధ్యతగల పౌరునిగా ట్రాఫిక్ పోలీసులకు, మోటర్ వెహికల్ అధికారులకు సహకరిస్తానని, ప్రమాదాలకు పాల్పడకుండా వాహనాలు నడుపుతానని, మితిమీరిన వేగంతో, అవగాహన రాహిత్యంతో, అతివేగంగా, జాగ్రత్తగా వాహనం నడపనని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో సహాయ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ దినేష్ , విశ్వశాంతి స్కూల్ ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు, కళాశాల లెక్చరర్ నరసింహారావు, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ స్పోర్ట్స్ కాంపిటేషన్‌లో ప్రతిభ కనబరిచిన దరిపల్లి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకే షన్, ట్రైనింగ్ తెలంగాణ రాష్ట్రం వారి ఉమ్మడి ఖమ్మం జిల్లా లో గల ప్రభుత్వ ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలలకు కొత్తగూడెం గవర్న మెంట్ పాలిటెక్నిక్ కళాశాల నందు నిర్వహించిన డిస్టిక్ లెవెల్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ కాం పిటేషన్ వివిధ విభాగాల్లో దరిపల్లి అనంతరాములు పాలిటెక్నిక్ కళ ాశాల విద్యార్థిని విద్యార్థులు ప్రతిభ కనబర్చారు.రన్నింగ్ 800 మీటర్ విభాగంలో మణిదీప్,షాట్ పుట్ లో సౌమ్యరన్నింగ్ 400 విభాగంలో మణిదీప్,లాంగ్ జంప్ లో సెకండ్ ప్రైజ్ విజయ్ ప్రతిభ కనబర్చారు

# సంక్షేమ పథకాల ఎంపిక జాబితాలో అర్హులందరినీ చేర్చాలి

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**



నాలుగు సంక్షేమ పథకాల ఎంపిక జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరిని చేర్చాలని సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకన పవన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత రెండు రోజులుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాల కోసం ఏర్పాటుచేసిన గ్రామసభలలో ప్రకటించిన జాబితాలలో అనేక మంది అర్హుల పేర్లు లేకపోవడంతో వారందరూ ఆవేదన వ్యక్తం చేస్తున్నా రన్నారు. ఎంపిక చేసిన జాబితాలో అర్హులైన వారి పేర్లు లేకపోవడం బాధాకరమని అన్నారు. నాలుగు పథకాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపికకై క్షేత్రస్థాయిలో మళ్లీ సర్వే చేసి విచారణ జరిపి అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అదే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ గ్రామ కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు బోయినపల్లి బసవయ్య, కొంగర భాస్కరరావు, బి సైదేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన సేవలతో ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం కల్పించాలి...

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**















ఖమ్మం (సూర్య బ్యూరో): ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి, ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకాన్ని కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రధాన ఆస్పత్రిలోని క్యాజువాలిటి, వెయిటింగ్ హాల్, ల్యాబ్, డయాగ్నొస్టిక్ సెంటర్, దోబీ మిషనరీస్, ఎంసిహెచ్ డబ్ల్యు. ట్రైనింగ్ సెంటర్, మెడికల్ కళాశాల బాలుర వసతిగృహం, ఎంసిహెచ్, యునాని, ఆయుర్వేద వైద్యశాల, ఓపి, మార్చురీ పక్కనున్న ఖాళీ స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన రోగుల సహాయకులతో మాట్లాడి, అందుతున్న సేవలు, ఆస్పత్రిలో ఏవైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ ఆరా తీశారు. అనంతరం అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ప్రభుత్వ దవాఖానకు వచ్చే వాహనాల పార్కింగ్, హాస్పిటల్ ప్రధాన గేట్, బయట వాహనాల రద్దీ నియంత్రణ, ప్రధాన మార్గం అర్బీ నిర్మాణ విషయమై కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టాలని అన్నారు. ఆసుపత్రికి కావాల్సిన వైద్య పరికరాలు, సౌకర్యాల గురించి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. రోగులకు అందించే భోజనం రుచికరంగా, పౌష్టికాహారంతో కూడుకు న్నదై ఉండాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో నిర్వహణ పక్కాగా ఉండాలని తెలిపారు. టూ వీలర్ పార్కింగ్ నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. పార్కింగ్ కు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఆస్పత్రిలో పారిశుద్ధ్య నిర్వహణ పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చిన రోగుల వైద్యం నిమిత్తం ఏ విభాగం ఎక్కడ ఉంటుందో తెలిసేలా తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. టాయిలెట్ మరమ్మత్తు పనులు వెంటనే పూర్తి చేయాలని అన్నారు. ఆస్పత్రిలోని క్రిటికల్ కేర్ భవనం వైపు, పరిపాలన భవనం వైపున సిసి రోడ్ల నిర్వహణకు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా ఆస్పత్రిలోని ప్రధాన ద్వారం వద్ద రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా ఏ విభాగం ఎక్కడుందని విషయంపై హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి రోగుల సహాయకులకు తెలపాలని అన్నారు. ఆస్పత్రికి 10 ఏసీలు, రేడియాలజీ పోస్టులు వెంటనే భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్ ను కలెక్టర్ ఆదేశించారు. ఆస్పత్రి నుంచి రోడ్డు అవతలకు మెడికల్ కళాశాలకు ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. ఎల్. కిరణ్ కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ డా. బి. కిరణ్, ఆర్ఎంఓ డా. రాథోడ్, గ్రేడ్ 2 నర్సింగ్ సూపరింటెండెంట్ జి. పార్వతమ్మ, వైద్యాధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# అర్హులందరికి పథకాల లబ్ది...

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -జాబితాలో పేర్లు లేవని ఆందోళన వద్దు..**

**అది ప్రాథమిక జాబితా మాత్రమే.. అర్హుల జాబితా కాదు.. కలెక్టర్**

**-నగరంలోని 28వ డివిజన్ ప్రకాశ్ నగర్ లో వార్డు సభలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**









ఖమ్మం (సూర్య బ్యూరో): ప్రభుత్వం చేపట్టబోయే నాలుగు సంక్షేమ పథకాల లబ్ది అర్హులందరికి అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం నగరంలోని 28వ డివిజన్ ప్రకాశ్ నగర్ లో నిర్వహించిన ప్రజాపాలన వార్డు సభలో కలెక్టర్ పాల్గొన్నారు. డివిజన్ ప్రజలు తమ సందేహాలను కలెక్టర్ ను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ళు, క్రొత్త రేషన్ కార్డులు, రేషన్ కార్డుల అప్డేట్ లపై కలెక్టర్ స్పష్టంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం అర్హులందరినీ ఎంపిక చేసి పారదర్శకంగా ప్రభుత్వ పథకాల అమలు చేయడం జరుగుతుందని, ప్రాథమికంగా ప్రకటించిన జాబితాలో ఒకటి రెండు మిస్ అయినా ఎటువంటి ఆందోళన అవసరం లేదని, దరఖాస్తు అందిస్తే వాటిని విచారించి పథకాల లబ్ది చేకూరుస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో ఎవరికైనా సొంత ఇండ్లు ఉండి ఉంటే సమాచారం అందిస్తే విచారణ చేస్తామని, ఇండ్లు ఉన్న వారి పేర్లు తొలగించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. 2023 లో వచ్చిన ప్రజాపాలన దరఖాస్తులు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు, మీ సేవా దరఖాస్తులను క్రోడీకరించి కొత్తగా రేషన్ కార్డులు అందించేందుకు జాబితా సిద్ధం చేశామని, ఈ జాబితాను ప్రజలు పరిశీలించి అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని, రేషన్ కార్డులకు అర్హులు ఇంకా ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజా పాలన లో వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, ఇందిరమ్మ ఇండ్ల సర్వే సేకరణ వివరాలు, ఇప్పుడు వచ్చిన అప్లికేషన్ లను పరిశీలించి అర్హులను ఎంపిక చేస్తామని అన్నారు. వితంతువులు, దివ్యాంగులు, అత్యంత నిరుపేదలు ప్రాధాన్యతగా జాబితా సిద్ధం చేశామని ఇది ప్రామాణిక జాబితా మాత్రమే అని కలెక్టర్ అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని, ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకోకపోతే దరఖాస్తులు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గజ్జెల లక్ష్మి వెంకన్న, డివిజన్ ప్రత్యేక అధికారి, మునిసిపల్ ఏఇ బాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు...

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాల జారీకి ప్రతిపాదనలను అందించాలి**

**-గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం (సూర్య బ్యూరో): గణతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఈ నెల 26న నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా చేయవలసిన ఏర్పాట్లపై బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ ఫ్లాగ్ హొస్టింగ్ చేస్తారని అన్నారు. ఉదయం 9.00 గంటలకు పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా జరిగే జిల్లా స్థాయి వేడుకలో జాతీయ సమైక్యతను తెలియజేస్తూ 3 కల్చరల్ ప్రోగ్రాం లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారికి తెలిపారు. గణతంత్ర వేడుకల దయాస్, సీటింగ్ ఏర్పాట్లు పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పకడ్బందీగా చేయాలని ఖమ్మం అర్బన్ తహసిల్దార్ కు ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, దీనిని అప్రమత్తంగా నిర్వహించాలని అన్నారు. జనవరి 26 నుంచి నూతనంగా ప్రారంభమయ్యే పథకాలకు సంబంధించి స్టాల్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. మోడల్ ఇందిరమ్మ ఇండ్ల నమూనాను స్టాల్ లో ఏర్పాటు చేయాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, మహిళా శక్తికి సంబంధించిన స్టాల్ ను గ్రామీణ అభివృద్ధి అధికారి సిద్ధం చేయాలని అన్నారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బంది ప్రశంసా పత్రాలు అందజేసేందుకు ప్రతిపాదనలు పంపాలని, ఈ జాబితాలో ఔట్ సోర్సింగ్ సిబ్బంది పేర్లు కూడా పంపాలని, వరదల సమయంలో బాగా పని చేసిన సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందేలా చూడాలని, స్వాతంత్ర్య సమరయోధులకు వాహనాలు ఏర్పాటు చేసి వేడుకలలో పాల్గొనేలా చేయాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. సమీక్ష లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, గణతంత్ర వేడుకలకు అవసరమైన మేర త్రాగునీటి క్యాన్లు ఆర్.డబ్ల్యూ.ఎస్. అధికారులు, మున్సిపల్ అధికారులు సమన్వయంతో ఏర్పాటు చేయాలని తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో సాంస్కృతిక కార్యక్రమాల కోసం పాఠశాల విద్యార్థులను తరలించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని వారికి అవసరమైన ఏర్పాట్లను చేయాలని అదనపు కలెక్టర్ విద్యాశాఖ అధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డి.ఆర్.ఓ. రాజేశ్వరి, ఆర్డీఓ నరసింహారావు, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హిందూ స్మశాన వాటికను పరిరక్షించడంలో అధికారుల విఫలం..

## -వేద పండితులు విజయ మారుతి శర్మ



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) -** పట్టణానికి ఉత్తరాన ఈశాన్య భాగములు ఉన్న అతి పురాతన హిందూ స్మశాన వాటికను పరిరక్షించాలని గతంలో పలుమార్లు అధికారులకు లిఖితపూర్వకంగా, పత్రికల ద్వారా విన్నవించుకున్న అధికారులు కానీ, ప్రజా ప్రతినిధులు కానీ, రాజకీయ నాయకులు కానీ పట్టించుకున్న పాపాన పోలేదని పట్టణ వేద పండితులు, ఇంటర్నేషనల్ అవార్డు గ్రహీత, దైవజ్ఞ శ్రీశ్రీ కామవరపు విజయ మారుతి శర్మ ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణ అభివృద్ధిలో అతి ముఖ్యమైన మానవ చివరి మజిలీ అయినటువంటి స్మశాన వాటికను గాలికి వదిలేయడం పట్ల హిందూ సాంప్రదాయాలను అవమానించినట్లే అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. స్మశాన వాటికల విలువలు తెలుసుకొని వాటి పరిరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని ఆయన హితువు పలికారు స్మశాన వాటిక ఊరుకు ఉత్తరాన ఉండాలనే ప్రధాన లక్ష్యంతో ఆనాడు గ్రామ పెద్దలు ఈశ్వర ప్రగడ లక్ష్మణరావు స్మశానానికి భూమిని కేటాయించి గ్రామానికి సంబంధించిన వారి అంత్యక్రియలు ఊరికి ఉత్తరాన జరగాలనే ఉద్దేశంతో స్మశాన వాటికను ఏర్పాటు చేస్తే దానిని రక్షించుకోవాల్సిన కనీస బాధ్యతను విస్మరించి ఇప్పుడున్న అధికారులు గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. మనిషి ఎంత గొప్పగా బతికినా చివరికి చితి అంటించాల్సింది స్మశాన వాటిక లోనే అని ఆయన గుర్తు చేశారు. ఈ క్రమంలోనే స్మశాన వాటికకు చుట్టూ ప్రహరీ గోడను ఏర్పాటు చేసి సుందరంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకో వాలన్నారు. ఇప్పటికే స్మశాన వాటికకు సంబంధించిన కొంత భూమి కబ్జాకి గురి అయిందని సంబంధిత అధికారులు కబ్జా కి గురి అయిన భూమిని వెలికి తీసి హిందూ సాంప్రదాయాన్ని రక్షించాలని ఆయన అధికారులకును కోరారు.

కులమతాలకు అతీతంగా గత 90 సంవత్సరాలుగా ఈ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించబడుతున్నాయని ఆదరణ లేకపోవడంతో చెత్తాచెదారంతో స్మశాన వాటిక భ్రష్టు పట్టిందన్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు పట్టించుకోని గోడను నిర్మాణం చేసి స్మశాన వాటికను పరిరక్షించాలని లేనిపక్షంలో ఆమరణ నిరాహార దీక్షకు పూనుకుంటానని ఆయన హెచ్చరించారు.

# అడవి సంపద పర్యవేక్షణ అందరి బాధ్యత

## -జిల్లా అటవీ శాఖ అధికారి - కృష్ణ గౌడ్..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** అటవీ సంపద పర్యవేక్షణ అందరి బాధ్యత అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని అన్నపురెడ్డిపల్లి, పెంట్లం, గ్రామాల్లోని అటవీ ప్రాంతాలు, బేస్ క్యాంపును ఆయన సందర్శించారు. వన సంరక్షణ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎదురు ప్లాంటేషన్ పరిశీలించగా వన సంరక్షణ సమితి అధ్యక్షులు చేదురుపల్లి రాములు ఎదురు ప్లాంటేషన్ కట్ చేసి అమ్ముకొనుటకు అనుమతి ఇవ్వాలని కోరగా, ఎదురు ప్లాంటేషన్ పై ఆరా తీసి కటింగ్ చేసి ములకలపల్లి డిపోకు తరలించి విక్రయిం చుకోవాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ సంపదను కాపాడుకోవటం మనందరి బాధ్యత అని, అటవీ శాఖ సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ సంపదను కాపాడాలని సూచించారు. అక్రమంగా అటవీ సంపద రవాణాకు సిబ్బంది సహకరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట డివిజనల్ అటవీ శాఖ అధికారి కోటేశ్వరావు, ఎఫ్ఆర్వో యల్లయ్య, సెక్షన్ ఆఫీసర్ అమరేందర్ సింగ్, బీట్ ఆఫీసర్ ఆదినారాయణ, అటవీ శాఖ సిబ్బంది, అన్నారు.

# ప్రజా అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## -పినపాక ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)-** ప్రజాభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పినపాక ఎమ్మెల్యే పాయ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం ఇరవెండి గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభకు ఆయన హాజరైయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలను మరింత అభివృద్ధి పరిచేందుకు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొత్త రేషన్ కార్డుల పథకాలను ఈనెల 26న ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గతంలో ప్రజాపాలన గ్రామ సభలలో దరఖాస్తులు చేసుకున్న వారి ఆధారంగా అర్హులైన వారిని గుర్తించడం జరిగిందన్నారు. పట్టా భూమి కలిగి వివిధ రకాల పంటలు సాగుచేట్టుకున్న వారికి మాత్రమే రైతు భరోసా పథకం వర్తిస్తుందని తెలిపారు. భూమి లేకుండా జాతీయ ఉపాధి హామీ పథకంలో 20 రోజులపాటు పనిచేసిన వారికి సంవత్సరానికి రూ 12వేలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా అందిస్తున్నామని తెలిపారు. సొంత ఇంటి స్థలం కలిగి ఉండి నిరుపేద అయినట్లయితే వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు అవుతాయని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన కొలతలతోనే నిర్మాణం చేసుకోవచ్చని అదనంగా కొలతలతో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసుకోవాలంటే తమ జిల్లా కలెక్టర్ అనుమతి కూడా తీసుకుంటామని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ పథకాల అమల విషయములో అధికారులు, పార్టీ నాయకులు ఎటు వంటి అక్రమాలకు పాల్పడిన సహించేది లేదని ఆయన హెచ్చరి ంచారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జమలారెడ్డి, ఎంపీఓ సునీల్ కుమార్, ఆర్ఐ నరసింహారావు, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుగ్గంపూడి కృష్ణారెడ్డి, లక్ష్మీపురం ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, బెల్లంకొండ రామారావు, పినపాక నియోజకవర్గ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, మహిళా నాయకురాలు సుగుణ, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతాయి

## -తహశీల్దార్ దోమల జగదీశ్వర ప్రసాద్..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్).** తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందుతాయని తహశీల్దార్ దోమల జగదీశ్వర్ ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని నర్సాపురం (రాజాపురం) గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి (తహశీల్దార్) దోమల జగదీశ్వర ప్రసాద్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి షేక్ పాషా గ్రామ సభ నిర్వహించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు లకు అర్హులైన లబ్ధి దారుల వివరాలను పంచాయతీ కార్యదర్శి ప్రకటించారు. ఈ సంద ర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హత ఉండి పేర్లు రాకపోయినట్లయితే దరఖాస్తు చేసుకోవాలని, లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరిగిందన్నారు. ఈ గ్రామ సభకు కొత్తగూడెం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ అబ్దుల్ రహమాన్ విచ్చేసి గ్రామసభను పర్యవేక్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎంత ప్రతిష్ఠాత్మకంగా లబ్ధిదారుల ఎంపికకు సంబంధించిన గ్రామసభలు ప్రశాంత వాతావరణంలో జరగాలని లబ్ధిదారులకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా దరఖాస్తు చేయాలని, ఎవరైనా కావాలని గొడవలు చేసినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ చంద్రశేఖర్, ఏఈఓ ప్రశాంత్, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

### వివిధ గ్రామాలలో రసవత్తరంగా గ్రామ సభలు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్** మండలంలోని వివిధ గ్రామా లలో బుధవారం జరిగిన గ్రామ సభలు రసవత్తంగా జరిగాయి... గ్రామ సభలలో గ్రామస్తులు అధికారు లను నిలదీశారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల జాబితాలలో అర్హులైన వారికి చాలా వరకు రాలేదని అధికారులతో స్థానికులు వాగ్వివాదం కు దిగారు. అరువులు,కేకల నడుమ గ్రామ సభ రసవత్తరంగా జరిగింది. బోదులబండ సభలో పథకాల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకంగా జరగలేదని మాజీ సర్పంచ్ కట్టెకోల నాగేశ్వరరావు, స్థానికులు నిరసన వ్యక్తం చేశారు.దీంతో స్పెషల్ ఆఫీసర్,మండల పంచాయతీ అధికారి శివ తో ఘర్షణ కు దిగారు. గ్రామస్తులు ఎంత చెప్పిన వినిపించుకోకుండా అరుపులు,కేకలతో సభలో నిరసన వ్యక్తం చేశారు.మంగాపురంతండా అరు పులు,కేకలతో గ్రామ సభ నిర్వహించారు. మండలం లోని కొంగర, కోనాయిగూడెం, శంకరగిరితండా, తిరుమలాపురం తండా, కొర్లగూడెం తదితర గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు.

### వైద్య సిబ్బంది సమాజ ఆరోగ్య నిర్మాణానికి పాటుపడాలి

**-డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ సైదులు**





**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):** వైద్య సిబ్బంది సమాజ ఆరోగ్య నిర్మాణానికి పాటుపడాలని ఖమ్మం డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ బెజవాడ సైదులు అన్నారు. బుధవారం బోనకల్ లోని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని రికార్డులను, మందులను పరిశీలిం చారు. మందుల కొరత లేకుండా చూడాలని, అవసరమైన మందులను అం దుబాటులో ఉంచాలన్నారు.ల్యాబ్ టెస్టులు ఏ విధంగా నిర్వహిస్తున్నారో, డెలివరీ కి సంబంధించిన అన్ని రికార్డులు, ఆరోగ్య సిబ్బంది హాజరు రిజిస్టర్ లను పరిశీలించారు. ఆసుపత్రిలోని వసతులను, ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది పనితీ రును, రోగులకు అందిస్తున్న సేవలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతిరోజు వైద్యశాలకు వచ్చే ఓపి సేవలను గురించి డా. స్రవంతిని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది క్రమం తప్పకుండా సమయపాలన పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి శ్రీనివాసరావు, మండల ఆరోగ్య పర్యవేక్షకులు దానయ్య, నర్సింగ్ ఆఫీసర్ ఉదయశ్రీ, ఫార్మసిస్ట్ రాదాలత, ల్యాబ్ టెక్నీషియన్ లు చంద్రశేఖర్ యాకూబ్, నాగరాజు, సిబ్బంది ఉన్నారు.

### పోలీస్ అసోసియేషన్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం (సూర్య బ్యూరో):** పోలీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన 2025 సంవత్సర క్యాలెండర్‌ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ బుధవారం పోలీస్ కమి షనర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమి షనర్ పోలీసు సిబ్బంది సమస్యలు పరిష్కరిం చేందుకు తన వంతుగా కృషి చేస్తామన్నారు. వారి సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు.కార్యక్రమంలో పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఏశోబు,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎం. వెంకటేశ్వర్లు, జానీమియా, మోహన్ రావు, పంతులు పాల్గొన్నారు.

# అయోమయం గందరగోళం

## - ఇందిరమ్మ ఇళ్ల అర్హుల జాబితా

## - వామపక్ష పార్టీనాయకులు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

అధికారుల సర్వే అనంతరం ఇందిరమ్మ ఇళ్ల అర్హుల జాబితాలో ఎంతోమంది అర్హుల పేర్లు లేకపోవడం శోచనీయమని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు చలమాల విఠల్ రావు, పౌర హక్కుల సంఘం జిల్లా నాయకులు కాటినేని శ్రీనివాసరావు, సీపీఐ ( ఎం.ఎల్ ) మాస్ లైన్ జిల్లా నాయకులు బీరెల్లి లాజర్, సీపీఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, తడికమళ్ల చిరంజీవి పేర్కొన్నారు. బుధవారం వీఎం బంజరలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వామపక్ష పార్టీ నాయకులు మాట్లాడుతూ జాబితాలో తమ పేరు లేకపోవడం వల్ల ఎంతోమంది అర్హులైన పేద లబ్ధిదారులు ఆందోళనలకు గురవుతున్నారని వెల్లడిచేశారు. తిరిగి దరఖాస్తులు పెట్టుకోమనడం వల్ల ప్రజలు గందరగోళానికి గురవుతున్నారని విమర్శించారు. ఎంతో పకడ్బందీగా అధికారులు ఇంటింటికి వచ్చి ఫోటోలు తీసి, సర్వే చేసిన తర్వాత కూడా జాబితాలో పేర్లు లేకపోవడం వల్ల గందరగోళానికి దారితీస్తుందన్నారు. తాము సర్వే చేసిన వారి పేర్లు ఎందుకు తిరస్కరణకు గురయ్యాయో,జాబితాలో పేర్లు ఎందుకు లేవో తమకు ఎటువంటి సమాచారము లేదని స్థానిక అధికారులు పేర్కొనటం విస్మయానికి గురిచేస్తుందని విమర్శించారు. పక్కా ఇళ్ల కోసం ఎప్పటి నుంచో ప్రజలు ఎదురు చూస్తుంటే ప్రభుత్వ తీరు వారి ఆశలపై నీళ్లు చల్లినట్లు ఉందన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం చివరిలో కూడా లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు తీసుకుని, ధ్రువీకరణ కోసం గ్రామ పంచాయతీ అధికారులతో అక్షాంశ రేఖాంశాలతో కూడిన ఫోటోలు తీసి అర్హుల జాబితా తయారు చేసిందన్నారు. తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజా పాలన దరఖాస్తులను ఆన్ లైన్ చేసి, వాటి ఆధారంగా అధికారులే క్షేత్రస్థాయిలో ఇంటింటికి వచ్చి అక్షాంశా రేఖాంశాలతో కూడిన ఫోటోలు తీసి డిజిటల్ నమూనాలో ఆన్ లైన్ చేసాక కూడా జాబితాలో పేర్లు లేకపోవడం, దానికి ఎవరూ జవాబుదారు వహించకపోవడం వల్ల ప్రస్తుతం జరిగే గ్రామ సభలకు అర్థం లేకుండా ఉందన్నారు. ఇన్నిసార్లు ఇదే అధికారులు దరఖాస్తులు, ఫోటోలు,ఆన్ లైన్లు చేసాక కూడా ఇంత గందరగోళం జరగడానికి కారణం ఎవరని ప్రశ్నించారు. పై స్థాయిలో మంత్రులు,అధికారులు చేసే ప్రకటనలకు క్షేత్రస్థాయిలో పరిస్థితికి పొంతన లేకుండా పోతుందన్నారు. ఎన్నిసార్లు దరఖాస్తు చేయాలో ప్రజలకు అంతు పట్టడం లేదని,ఇది ప్రజల అవసరాలతో ఆడుకోవడమేనని విమర్శించారు. తిరిగి ఇప్పుడు దరఖాస్తు చేసిన వారి పేర్లు జాబితాలో చేర్చుతారో లేదో కూడా అర్థం కాని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఉపాధి హామీ జాబు కార్డుతో సంబంధం లేకుండా పట్టాదారు పాసుపుస్తకం లేని పేదలందరికీ సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇచ్చే ఇందరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని వర్తింపజేయాలని కోరారు. జాబు కార్డు నిబంధన పెట్టడం వల్ల చిరు వ్యాపారులు, చేతువృత్తులపై ఆధారపడేవారు ఈ పథకానికి దూరమవుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రకటించిన గ్యారెంటీలకు గానీ,పెన్షన్లు వంటి ఇతర సంక్షేమ పథకాలకు నిరంతర దరఖాస్తులు తీసుకునే వ్యవస్థ ఉండాలని కోరారు.

# ఫిబ్రవరి 10లోపు అందుబాటులోకి

## - మంత్రులు, పొంగులేటి తుమ్మల ఆదేశాలతో శరవేగంగా పనులు

## - రూ.37 కోట్లతో 3 మార్కెట్ అప్రోచ్ రోడ్లకై ప్రభుత్వానికి నివేదిక

## - విలేకరుల సమావేశంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు

**ఖమ్మం రూరల్, సూర్య మేజర్ న్యూస్**

మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల ఆదేశాలతో మద్దులపల్లి మార్కెట్ ని రైతుల సౌకర్యార్థం ఫిబ్రవరి 10లోపు అందుబాటులోకి తీసుకువస్తామని మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు అన్నారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి పంచాయతీ పరిధిలోని నిర్మాణం జరుగుతున్న మార్కెట్లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఖమ్మం నగరంలోని మార్కెట్ను ఆధునీకరణ చేస్తుండటంతో రైతులకు మద్దులపల్లి మార్కెట్ను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు శరవేగంగా పనులు జరుగుతున్నాయన్నారు. ఎన్ఎస్పి భూమి పై ఉన్న అడ్డంకులు తొలగిపోయాయని ఆ భూమిని రెవెన్యూ ఆధ్వర్యంలో మార్కెట్ కు అప్పగించనున్నారు. మార్కెట్ ప్రారంభోత్సవంతో పాటు కార్యకలాపాలకు కొనసాగడంలో కావాల్సిన మెకానిజంపై మార్కెట్ పాలకవర్గం ఆధ్వర్యంలో తీర్మానం చేసినట్టు తెలిపారు. మద్దులపల్లి టు మార్కెట్ , ఆటోనగర్ టు మార్కెట్ , గొల్లగూడెం టు మార్కెట్ వరకు ఉన్న ఈ మూడు రోడ్లు 100 అడుగులు,డివైడర్ తో ఏర్పాటు జరగనున్నాయన్నారు. దీనిపై



మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. అందులో భాగంగా ఆర్ అండ్ బి అధికారులు ఎస్టిమేషన్ కూడా వేశారన్నారు. రూ . 37 కోట్ల వ్యాయామంతో నిర్మించనున్న రోడ్ల ప్రపోజల్ ప్రభుత్వానికి నివేదించినట్లు తెలిపారు. కావున త్వరితగతిన సంబంధిత పనులు సైతం ప్రారంభం కానున్నాయని రైతులు మార్కెట్ ను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ పంతులు నాయక్ , ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్య సురేష్ నాయక్ , కందుకూరి వెంకటనారాయణ, ఏటుకూరి సుధాకర్, మండల నాయకులు గునిగంటి సురేష్, కల్లెం శేశిరెడ్డి, కొక్కు రాజు తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ అసిస్టెంట్ ఆత్మహత్యాయత్నం

## - చికిత్స పొందుతూ మృతి చెందిన సత్తెనపల్లి రవి కుమార్



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**మండల పరిధిలోని లంకాసాగర్ పిహెచ్సి లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగి ఆత్మహత్యకు పాల్పడడంతో మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. లంక సాగర్ పి హెచ్ సి లో హెల్త్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న సత్తెనపల్లి రవికుమార్ (45) గత కొ ంతకాలంగా ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నాడు. ఒత్తిడి తట్టుకోలేక సోమవారం సాయంత్రం కలుపు మందు తాగి ఆత్మహత్య పాల్పడ్డారు. గమనించిన స్థానికులు వెంటనే ఖమ్మం వైద్యం కొరకు తరలించి మెరుగని వైద్యం కొరకు హైదరాబాద్ తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. సత్తుపల్లికి పట్టణానికి చెందిన సత్తెనపల్లి రవి పెనుబల్లి మండలంలోని లంకాసాగర్ పిహెచ్సి పరిధిలో అందరికి సుపరిచితుడు. గత కొన్ని రోజుల క్రితం సి ఆర్ పి చేసి ప్రాణాలు కాపాడిన ఉద్యోగా కలెక్టర్ చేత ప్రశంస పత్రం అందుకున్నారు. మృతుని కుటుంబంలో కొద్ది రోజుల్లో శుభకార్యం ఉండగా ఇలా జరగటం దురదృష్టకరమని వైద్యులు కిరణ్ కుమార్, లంకసాగర్ పిహెచ్సి తోటి సిబ్బంది విచారం వ్యక్తం చేసి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుడి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని వారు తెలిపారు.

# కూసుమంచి శివాలయ అభివృద్ధికి రూ.3.30 కోట్లు విడుదల

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ ....**



కూసుమంచి మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ గణపేశ్వరాలయం( రామలింగేశ్వర స్వామి)గుడి అభివృద్ధి కోసం రేవంత్ రెడ్డి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. రామలింగేశ్వర స్వామి క్షేత్రం అభివృద్ధి పనులకు తెలంగాణ రాష్ట్ర శాసనసభలో2024-25 ఆర్థిక సంవత్సర వార్షిక బడ్జెట్ సమావేశాల్లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి కు రెవెన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వినతి మేరకు కూసుమంచి లోని రామలింగేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.3.30 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టనుంది. కూసుమంచి రామలింగేశ్వర స్వామి ఆలయ కాంప్లెక్స్ విస్తరణ, భక్తులకు అవసరమైన అధునాతన సదుపాయాలకు రూ 3.30 కోట్లు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆలయ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,కి ఖమ్మం జిల్లా నాయకులు, పాలేరు నియోజకవర్గ నాయకులు, దేవాలయ కమిటీ చైర్మన్ రేలా ప్రదీప్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు, ఆలయ ఈవో కాముని శ్రీకాంత్ కృతజ్ఞతలు తెలిపారు.

# బోనకల్ సొసైటీలో యూరియా కొరత లేదు

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్ ):**



బోనకల్ సొసైటీలో యూరియా కొరత లేదని సొసైటీ చైర్మన్ చావా వెంకటేశ్వరరావు తెలిపారు. బోనకల్, చిరునోముల రెండు గ్రామాలకు సంబందించి సొసైటీలో ప్రస్తుతం 890 బస్తాల యూరియా స్టాకు ఉందన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎరువులను సకాలంలో తెప్పిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సేవలందిస్తున్నామని పేర్కొన్నారు.

# కూసుమంచి గ్రామ సభలో పలుచోట్ల రసాభాస, నిరసన వ్యక్తం

## -చేసిన బీఆర్ఎస్ బిజెపి ప్రతిపక్ష పార్టీలు

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ ..**





మండల పరిధిలో.. బుధవారం 22 కూసుమంచి గ్రామ పంచా యతీల పరిధిలో ఎన్నికల సమ యంలో ఇచ్చిన హామీలు అమ లులో భాగంగా రైతు భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం గురించి క్షేత్ర స్థాయిలో విచారణ జరపడానికి గ్రామ సభలు నిర్వహించడం జరిగింది. మండల పరిధిలో బుధవారం జరిగిన గ్రామసభలలో చాలా చోట్ల అధికారులపై గ్రామస్తులు చాలా చోట్ల ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది. మండల పరిధిలోని కూసుమంచి గ్రామం జరిగిన ప్రజా పాలన గ్రామసభలో లబ్ధిదారుల పేర్లు లీస్టో రాకపోవడంతో అధికారులపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముసాయిదా జాబితా పై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ అధికారులను నిలదీశారు. ఎంపిక పారదర్శంగా జర గకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. కూసుమంచి గ్రామంలో పలు వురు లబ్దిదారులు గ్రామసభలో ఉన్న అధికారులతో మాట్లాడుతుండగా అధికారులు ఆ సమయంలో అక్కడి నుంచి వెళ్లిపోవడంపై గ్రామస్తులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

ప్రజలతో మాట్లాడే ఓపిక లేనప్పుడు గ్రామ సభ ఎందుకు ఏర్పాటు చేశారు, ఒకే ఇంట్లో ముగ్గురికి ఇందిరమ్మ ఇల్లు లిస్ట్ పేర్లు లో ఎలా వచ్చాయి, అసలైన నిరుపేదలకి లిస్టులో పేరు రాలేదు అని మీడియా ముందు వాపోయారు.

# పోలీసులను పెట్టి గ్రామసభలు నిర్వహించడం సరికాదు

## -పేదలకు ఇండ్లు రేషన్ కార్డులు ఇవ్వాలి

## -సిపిఎం రఘునాధపాలెం మండల కార్యదర్శి ఎస్.నవీన్ రెడ్డి

**రఘునాధపాలెం సూర్య మేజర్ న్యూస్**



జనవరి 22 ఖమ్మం జిల్లా రఘునాథపాలెం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలులో భాగంగా రఘునాధపాలెం మండలాల్లో గ్రామాల్లో పెట్టిన గ్రామసభ లో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కార్యక్రమంలో పోలీసులను పెట్టి నిర్వహించటం సరైన పద్ధతి కాదని సిపిఎం రఘునాథపాలెం మండల కార్యదర్శి ఎస్.నవీన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. అర్హత కలిగిన పేదలను దరఖాస్తు చేసుకోనీయకుండా సమస్యల పైన అధికారులని అడగనీయకుండా వివరాలు తెలుసుకు నేకుండా పోలీసుల ను ఉపయోగించడం ఎట్లాంటి వైఖరు జిల్లా మంత్రి చెప్పాలన్నారు. పోలీసులను పెట్టి గ్రామసభలు నిర్వహించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని వారన్నారు. గ్రామసభలు పోలీసులు లేకుండా నిర్వహించే పరిస్థితి లేదంటేనే ప్రజల్లో వ్యతిరేకతను అర్థం చేసుకోవచ్చని వారు తెలియజేశారు. మండల ంలో జరిగిన అన్ని గ్రామపంచాయతీలో గ్రామ సభల్లో ప్రజలు తమ నిరసనలను తెలియజే శారని వారన్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వం లబ్ధిదారుల ఎపిక ప్రక్రియ పక్కదారి పట్టకుండా సరైన పద్ధతిలో చేపట్టాలని వారి డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు మంజూరు చేయాలని ఒక ప్రకటనలో తెలియజేశారు.

---

# ముదిగొండ మండల గ్రామాలలో గ్రామసభలో రభస

**-అర్హులకు సంక్షేమ పథకాలు రాలేదంటూ నిరసనలు**

**-గ్రామసభలో వాగ్వాదానికి దిగిన రైతులు, గ్రామస్తులు**

**-గ్రామసభల్లో రసాభాస, అర్హతలున్నా జాబితాల్లో పేర్లు లేవని అధికారులపై గ్రామస్థుల ఆగ్రహం**

**ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్ :-**





మండల పరిధిలోని పండ్రేగుపల్లి, వెంకటాపురం, ముత్తారం, గోకినేపల్లి, న్యూలక్ష్మీపురం గ్రామపంచాయతీలలో మంగళవారం, బుధ వారం, నిర్వహించిన గ్రామసభలో పెద్దఎత్తున రభస చోటుచేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో భాగంగా రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకం గురించి క్షేత్రస్థాయిలో విచారణ జరపడానికి మండలం పరిధిలో గ్రామాలలో ఏర్పాటు చేసిన గ్రామసభ రసాభాసగా మారింది. గ్రామసభలో ప్రకటించిన పథకాల వివరాలు విన్న తర్వాత, గ్రామ ప్రజలు అసంతృప్తిని వ్యక్తం చేశారు. పథకాలు కేవలం కొంతమందికి మాత్రమే అందజేసి, చాలా మంది అసలైన అర్హులను పక్కనబెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు సర్వేను సరైన విధంగా నిర్వహించలేదని, గ్రామంలో చాలా మంది ఇళ్లులేక అవస్థలు పడుతున్నారని ప్రజలు నిలదీశారు. అధికారులు సర్వేను సమగ్రంగా నిర్వహించి, ప్రతి అర్హుడికి తగిన న్యాయం చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. అర్హులైన వారికి పథకాలు అందలేదని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇండ్లు, రేషన్ కార్డులు, జాబితాల్లో తమ పేర్లు లేకపోవడంతో గ్రామ స్థులు అధికారులను నిలదీస్తున్నారు. దీంతో పలుచోట్ల గ్రామసభలు రసాభాసగా మారా యి. అధికారులు, పోలీసులు కల్పించుకుని గ్రామస్థులకు సర్థిచెప్పే ప్రయత్నం చేస్తున్నారు. మండల పరిధి గ్రామాలలో పలువురు లబ్ధిదారులు గ్రామ సభలో ఉన్న అధికారులతో మాట్లాడుతుండగా వారు ఆ సమయంలో అక్కడి నుంచి వెళ్లిపోవడంపై గ్రామ ప్రజలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజలతో మాట్లాడే అంత ఓపిక అధికారులకు లేకపోతే గ్రామసభ ఎందుకు ఏర్పాటు చేశారని మీడియా ముందు వాపోయారు.

# గత డబుల్ లబ్ధిదారులకు ఇందిరమ్మ పథకంలో అవకాశం కల్పించాలి

## -బిఆర్ఎస్ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బంధం

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**



గత ప్రభుత్వంలో డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేసిన లబ్ధిదారులకు ఇందిరమ్మ పథకంలో అవకాశం కల్పించాలని బిఆర్ఎస్ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బంధం నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని ముష్టికుంట గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసినప్రజాపాలన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామంలో 50 మంది లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేసిందని అన్నారు. ప్రజాపాలన ప్రభుత్వంలో కేవలం వారిలో ఇద్దరు, ముగ్గురు మాత్రమే ఎంపిక చేశారని అధికారులను ప్రశ్నించారు. 50 మంది లబ్ధిదారులను పరిశీలించి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి. ఆహార భద్రత కార్డుల కోసం 500 మందిపైగా దరఖాస్తు చేసుకోగా, కేవలం 140 మందితో మాత్రమే జాబితాను సిద్ధం చేశారని వాపోయారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసాలో మరింత మంది అర్హులు ఉన్నారని, వారికి అవకాశం కల్పించాలని కోరారు. అధికారులు సాంకేతిక సమస్యల చూపుతూ నిజమైన అర్హులను పథకాలకు దూరం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా నిజమైన అర్హులను గుర్తించి పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు షేక్ హుసేన్ సాహెబ్, దొప్ప కృష్ణ, షేక్ ఇబ్రహీం, షేక్ చాంద్పాషా, షేక్ నజీరు, ఎల్కే బాబు ఎస్కరఫీ, దారగాని నాగేశ్వరరావు, బంధం వెంకన్న, బొడ్డుపల్లి నరసింహరావు, కొట్టి నరేష్, పుల్లయ్య, పండగ సీతారాములు తదితరులున్నారు.

# గొల్లపూడి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు అర్హులకు ఇవ్వాలి

**-యామాల గోపాలరావు. సిపిఐ మండల కార్యదర్శివైరా**

**వైరాసూర్యమేజర్ న్యూస్::-**



ప్రభుత్వం ఎంతో ప్రతిష్ట ప్రతిష్టా త్మకంగా ప్రవేశ పెట్టిన నాలుగు పథకాలలో ఇందిరమ్మ ఇల్లు,రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ, అలాగే రేషన్ కార్డులు పథకాల గురించి గొల్లపూడి గ్రామంలో గ్రామ ప్రజా పాలన గ్రామ సభ నిర్వహించినారు .ఈ గ్రామ సభలో ఇందిరమ్మ ఇల్లు గురించి పరిపాలన అధికారి లిస్టు చదువుగా లిస్టులో ఉన్న పేర్లు మొత్తం గతంలో ఇల్లు ఉన్న వారికే మంజూరైనాయని, ఈ లిస్టు ఒకవైపే నడిచిందని ఇది అసలైన లిస్టు అర్హులది కాదని సిపిఐ వైరా మండల కార్యదర్శి యామాల గోపాలరావు అధికారులను నిలదీశారు. ఈ లిస్టు ను రద్దు చేస్తూ మరోసారిగొల్లపూడి గ్రామంలో రీ సర్వే చేసి ఇందిరమ్మ ఇల్లు నిజమైన అర్హులకు మంజూరు చేయలి అని వినతి పత్రం అందజేశారు. అసలైన అర్హులు కీ రాకపోగా అర్హత లేని వారి పేర్లు లిస్ట్ లో చేర్చి చదివారని వీటిని వెంటనే రిజెక్ట్ చేసి రీసర్వ్ చేసి అర్హులైన లబ్ధిదారులకి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయలి గ్రామసభలో గ్రామ పరిపాలన అధికారి గకు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గంజిని పోయిన తిరుమలయ్య, వెంపటి పరశు రాములు, కంజనుబోయిన రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షనాయకులు చెప్పేది నమ్మకండి.. పరికపల్లి శ్రీను

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**



ప్రభుత్వ పథకాలు అర్హ్యులుగ ఉన్న వారికే అందుతాయని గ్రామ సభలో గంటగోళ్ళం చేసే ప్రతిపక్ష నాయక ులు చెప్పిన మాట్లు నమ్మొద్దని కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దము నగాల మాజీ సర్పంచ్ ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఈనెల 21 నుండి నేటి వరకు జరిగే గ్రం సభలో అందరు సహకరించి ప్రభుత్వం అందించే రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డు,ఇందిరమ్మ ఇండ్లు పథకాల అమలులో అర్హులను నిష్పక్షపాతంగా గుర్తిస్తారని,ఒకవేళ అర్హత ఉన్న వారి పేర్లు జాబితాలో రాణి పక్షంలో మండలంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారని దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# ఘనంగా వేదాన్స్ పుట్టినరోజు వేడుకలు

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**



స్థానిక 108 పైలెట్ కాలసాని వెంకటరావు, భవానీ దంపతుల ద్వితీయ తనయుడు చిన్నారి వేదాన్స్ మొదటి పుట్టినరోజు వేడుకలు బుధవారం బోనకల్ లోని దివ్యాం గుల కేంద్రమైన శాంతి నిలయంలో ఘనంగా నిర్వహించారు. దివ్యా ంగులు, కుటుంబ సభ్యుల సమక్షంలో చిన్నారి వేదాన్స్ పుట్టిన రోజు కేక్‌ను కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం దివ్యాంగులకు అన్నదానం నిర్వహించారు. దేవాన్ష్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని శాంతి నిలయ నిర్వహకురాలు సిస్టర్ అల్ఫీ, కుటుంబ సభ్యులు ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా కాలసాని వెంకటరావు మాట్లాడుతూ తమ తనయుడు వేదాన్స్ మొదటి పుట్టినరోజు వేడుకలను కుటుంబ సభ్యులతో కలిసి దివ్యాంగుల మధ్య జరుపుకోవడం ఆనందదాయకంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలసాని బాబు, సులోచన, చేతుల తిరుపతరావు, అరుణ, కాలసాని పరశురాం, భార్గవి, నాగేశ్వరావు , భవాని, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల26 న నాలుగు పధకాలు ప్రారంభిస్తాం

**-నిజమైన అర్హులను ఎంపిక చేసేందుకు మళ్లీ గ్రామ సభలు**

**-రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాలను ఈ నెల 26 న ప్రారంబించనున్నట్లు రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మండలం లోని మోటాపురం, కోరట్లగూడెం, కోనాయి గూడెం,పైనంపల్లి, అప్పలనరసింహపురం, కొంగర, కట్టుకాచారం, బుద్ధారం గ్రామాలలో బుధవారం పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన, ప్రారంభోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...నిజమైన అర్హులను ఎంపిక చేసేందుకే మళ్లీ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభలు నిర్వహిస్తామని అన్నారు. నాలుగు పథకాలకు జాబితాలో పేర్లు రాకపోతే ఎవరూ కూడ అధైర్యపడవద్దని అన్నారు. నాలుగు రోజుల పాటు విడతల వారీగా ఆయా గ్రామాలలో జరిగే గ్రామ సభలో దరఖాస్తులు చేసుకునే వారిలో నిజమైన అరువులు ఉంటే వారికి వెంటనే పథకాలు అందించడం జరుగుతుందని అన్నారు. రెచ్చగొట్టే మాటలను ఈ ప్రభుత్వం పట్టించుకోదని, చిత్తశుద్ధితో పనిచేయటమే ఈ ప్రభుత్వంకు తెలుసన్నారు. ప్రతి గ్రామ సభలో కొందరు ఉద్దేశపూర్వకంగా కావాలని మాట్లాడుతున్నారని అన్నారు.గత ప్రభుత్వం ఏనాడు కూడా గ్రామ సభలో నిర్వహించలేదని అన్నారు. పరువు లేని వారికి ఇల్లు ఇస్తామని ఏ పైరవీ అక్కర్లేదన్నారు. ఇప్పుడు ఇచ్చే అప్లికేషన్ లో అర్హులేన వాటిని కూడా పరిశీలిస్తామని అన్నారు. గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని అన్నారు. పర్యటనలో కొంగర గ్రామం వద్ద నాట్లు వేసే కూలీల వద్ద ఆగి వారితో ముచ్చటించారు. అక్క...చెల్లి అంటూ ఆప్యాయంగా పలకరించారు. తాను చిన్నత నంలో నాన్నతో కలిసి వ్యవసాయ పనులు చేశానని పేర్కొన్నారు.



హైదరాబాదులో ఉన్న... పుట్టి పెరిగి... నారాయణపురం లోని అన్నారు. అంతకు ముందు మంత్రిని మోటాపురంలో రావెల కృష్ణారావు ఆధ్వర్యంలో గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయబాబు,ఆర్డీవో నరసింహారావు, స్పెషల్ ఆఫీసర్ రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెను నూపూసల సీతరాములు,నాయకులు శాఖమూరి రమేష్,కోడాలి గోవిందరావు, నెల్లూరి భద్రయ్య,బొడ్డు బొందయ్య స్వర్ణకుమారి,రావెళ్ళ కృష్ణారావు,బచ్చలకూరి నాగరాజు,జెర్రిపోతుల అంజని వేణు,పెంటమళ్ల పుల్లమ్మ,పాకనాటి సంగీత గుడిమళ్ళ మధు,వెంకన్న,కొచ్చర్ల శ్రీనివాసరావు,మేకల వెంకటేశ్వర్లు,కొమ్మినేని విజయబాబు,వడ్డే జగన్,కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించాలని వినతి పత్రాన్ని అందజేసిన బి.జే.పి నాయకులు



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన డివిజన్ సభలయందు నియమించబడ్డ అధికారులకు ఖమ్మం భారతీయ జనతా పార్టీ 1టౌన్ అధ్యక్షులు గడిల నరేష్ సూచన మేరకు 23వ డివిజన్ ఇంచార్జ్ దీకొండ శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో స్థానిక 23 వ డివిజన్ నందు అర్హులైన ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందించాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈకార్యక్రమంలో వన్ టౌన్ అధ్యక్షులు గడిల నరేష్ జిల్లా నాయకులు మంద సరస్వతి రుద్ర ప్రదీప్ , వీరవెల్లి రాజేష్ గుప్తా , మార్తి ప్రసాద్, దీకొండ శ్యామ్ , చింతమల్ల వీరస్వామి ,బండ్ల రిగాన్ ప్రతాప్ గారు, టౌన్ పదాధికారులు, పాలెపు రాము , గోలి పని కుమారి , ఊరుకొండ ఖాదర్ ,రుద్ర ప్రతాప్ , మన్యం నాగమణి, వెంగళం జగదీష్ , తదితరులు పాల్గొన్నారు

## శ్రీ శివాలయ ప్రతిష్ట , అమ్మవారి ఆలయ పంచమ పుష్కర (షష్టాబ్ది) మహాకుంభాభిషేకం

**- వాల్ పోస్టర్స్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే**



**పాల్వంచ రూరల్, సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని కేశవాపురం, జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) ఆవరణలో నూతనముగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ శివాలయం ప్రతిష్ట, శ్రీ అమ్మవారి ఆలయ నిర్మాణము జరిగి 60 సంవత్సరములు పూర్తి అయ్యింది. ఈ సందర్భంగా శ్రీ అమ్మవారి ఆలయ పంచమ పుష్కర (షష్టాబ్ది) మహా కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమములు ఫిబ్రవరి 6వ తేదీ నుండి 10 వరకు 5 రోజుల పాటు అత్యంత వైభవముగా నిర్వహించ నున్నారు.ఇందులో భాగంగా భక్తులకు తెలియుటకు వాల్ పో స్టర్లు, కరపత్రముల ద్వారా విస్తృత ప్రచారం నిమిత్తం బుధవారం స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు చే వారి క్యాంపు కార్యాలయంలో వాల్పోస్టర్స్, కరపత్రములను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి , అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు. ముందుగా దేవస్థాన అర్చకులుకూనంనేని సాంబశివరావుకి ఆశీర్వచనం చేసి అమ్మవారి శేషవస్త్రప్రసాదమును అందచేసారు.

## రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**-ప్రజా పాలన గ్రామ సభలో మాట్లాడిన స్పెషల్ ఆఫీసర్ నరసింహారావు**



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ నరసింహారావు తెలిపారు బుధవారం మండలంలోని తిరుమలాయపాలెం,కొక్కిరేణి, ఎర్రగడ్డ ఆయా గ్రామాల్లో ప్రజా పాలన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హత కలిగిన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు జారీ సంక్షేపతకాలు ను లబ్ధిదారులకు అందించేందుకు ప్రజా పాలన గ్రావంసభలు నిర్వహిస్తుందన్నారు గ్రామాల్లో ప్రజా పాలన గ్రామసభలను బుధవారం నిర్వహించారు. ఈ సభలకు హాజరైన స్పెషల్ ఆఫీసర్ నరసింహారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందించేందుకు ప్రజా పాలన గ్రామసభలు నిర్వహిస్తుందన్నారు. లబ్ధిదారులందరికీ పారదర్శకంగా పథకాలను వర్తింపజేసేందుకు ప్రజా పాలన గ్రామసభలు ఉపయోగపడతాయన్నారు. సర్వేలలో చేసిన జాబితాలలో లబ్ధిదారుల పేర్లు రానిపక్షంలో ప్రజాపాలన గ్రామసభల్లో దరఖాస్తు అందజేస్తే అధికారులు సర్వే చేసి అర్హులైన వారందరికీ పథకాలు వర్తింప చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు స్పెషల్ ఆఫీసర్లు నూతనంగా ఎన్నికైన ఇందిరమ్మ కమిటీ సభ్యులు పంచాయతీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# పగిడిత్తుల రామకృష్ణ మూడవ వర్ధంతి

**-ఎమ్మార్పీఎస్ కు ఆయన చేసిన సేవలను మరువలేము**

**-ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు వంగూరి**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మాదిగ జాతి హక్కుల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి రామకృష్ణ అని ఆయన సేవలను కొనియాడిన నాయకులు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలు చల్లి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా నాయకులు ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు వంగూరి మాట్లా డుతూ... ఎమ్మార్పీఎస్ గ్రామ నాయకుడిగా మహా జననేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఆయన చేసిన సేవలు మరువలేమన్నారు. నేలకొండపల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడిగా నిరంతరం వర్గీకరణ కొరకు పోరాడిన వ్యక్తిగా ఆయన సేవలను కొనియాడారు. ఆయన మరణించినప్పటికిని ఆయన సేవలు మరవలేమన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు వంగూరి ఆనందరావు మాదిగ,మాజీ ఎంపిటిసి బొడ్డు బొందయ్య, నాయకులు కాసాని నాగేశ్వరరావు,పెద్దపాక వెంకట్,ఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకుడు పగిడికత్తులు ఈదయ్య,ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు మాదాసి వెంకన్న,పి సాలయ్య,సైదులు,శ్రీకాంత్, పి వినయ్ కుమార్,గ్రామ నాయకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వివిధ గ్రామాలలో రసవత్తరంగా గ్రామ సభలు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్** మండలం లోని వివిధ గ్రామాలలో బుధవారం జరిగిన గ్రామ సభల రసవత్తంగా జరిగాయి... గ్రామ సభలలో గ్రామస్తులు అధికారులను నిలదీశారు. రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్ల జాబితాలలో అర్హులైన వారికి చాలా వరకు రాలేదని అధికారులతో స్థానికులు వాగ్వివాదం కు దిగారు. అరుపులు,కేకల నడుమ గ్రామ సభ రసవత్తరంగా జరిగింది. బోదులబండ సభలో పథకాల లబ్దిదారుల ఎంపికలో పారదర్శకంగా జరగలేదని మాజీ సర్పంచ్ కట్టెకోల నాగేశ్వరరావు, స్థానికులు నిరసన వ్యక్తం చేశారు.దీంతో స్పెషల్ ఆఫీసర్,మండల పంచాయతీ అధికారి శివ తో ఘర్షణ కు దిగారు. గ్రామస్తులు ఎంత చెప్పిన వినిపించుకోకుండా అరుపులు,కేకలతో సభలో నిరసన వ్యక్తం చేశారు.మంగాపురంతండా ఆరుపులు,కేకలతో గ్రామ సభ నిర్వహించారు.మండలం లోని కొంగర, కోనాయిగూడెం, శంకరగిరితండా, తిరుమలాపురం తండా, కొరట్లగూడెం తదితర గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు.

# ఇన్‌స్పైర్ మానక్‌లో జాతీయ స్థాయికి ఎంపికైన రెజొనెన్స్ స్కూల్ శ్రీ నగర్ విద్యార్థులు

## -సైన్స్ ప్రాజెక్ట్‌లో వరుసగా 2వ సంవత్సరం కూడా జాతీయ స్థాయికి ఎంపిక కావటం అద్వితీయం

## - విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

స్థానిక శ్రీనగర్‌కాలనీలోని రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులు సి. హెచ్. అన్విత ఎ. చరితలు ఇన్‌స్పైర్ మానక్- 2023లో పాల్గొని ఫుట్‌ప్రెస్ నెమాటిక్ లిఫ్టర్ జాక్ ప్రాజెక్ట్‌ను ప్రదర్శించి జిల్లా, రాష్ట్రస్థాయిలలో విజయాన్ని సాధించి, జాతీయస్థాయికి ఎంపికై మరోసారి విజయ పతాకం ఎగురవేశారు. ఇన్‌స్పైర్ మానక్ -2023లో జాతీయస్థాయికి ఎంపికైన ఫుట్‌ప్రెస్ నెమాటిక్ లిఫ్టర్ జాక్ ప్రాజెక్ట్‌ను రూపొందించిన రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులు యాజమాన్యాన్ని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అభినందించారు. భహుళ అంతస్థుల భవనాలను నిర్మించే కార్మికులకు ఉపయోగపడే విధంగా నూతన సాంకేతిక పరిజ్ఞానంతో వారి పనులను సురక్షితంగా చేసుకోవడానికి వినూత్న ఆలోచనలతో సమాజంలోని సమస్యలకు పరిష్కారం చూపిస్తూ నిర్మించిన ఈ ప్రాజెక్ట్ ఎంతో విలువైనదని కార్మికులకు ఉపయోగకరమైనదని, ఖమ్మం జిల్లా నుండి సైన్స్ ప్రాజెక్ట్‌లో వరుసగా 2వ సంవత్సరం కూడా జాతీయస్థాయికి రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులు ఎన్నిక కావటం అద్భుతమని అభినందిస్తూ, విద్యార్థులు జాతీయస్థాయిలో విజయాన్ని సాధించి ఖమ్మం జిల్లా పేరును



నిలపాలని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు మాట్లాడుతూ, రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులను అభినందించి ప్రోత్సహించిన జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు . విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దుతూ విద్యను సామాజిక సమస్యలకు పరిష్కారాలు చూపించే విధంగా విద్యాభోదన చేస్తున్నామని తెలియజేసి, విద్యార్థులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మండలంలో ప్రశాంతంగా ముగిసిన గ్రామసభలు

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



తెలంగాణ ప్రభుత్వం అమలు చేయనున్న ప్రజా సంక్షేమ పథకాలపై మండలంలోని అన్ని పంచాయతీలలో నిర్వహించిన గ్రామ సభలు ప్రశాంతంగా ముగిశాయని ఎంపీడీవో బి సురేందర్ తెలిపారు. మండలంలో మంగళవారం 16 గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. రెండో రోజు బుధవారం 15 గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల కొరకు 1649,రేషన్ కార్డు 2263,రైతు భరోసా239,ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు1060 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో తెలిపారు. వచ్చిన దరఖాస్తులను అధికారులు స్వీకరించి నమోదు చేపట్టారు. గ్రామసభలకు తమ తమ దరఖాస్తులతో గ్రామస్తులు వందలాదిగా తరలి వచ్చారు. కొన్ని గ్రామాల్లో తమ సమస్యలపై ప్రజలు అధికారులను నిల దీశారు. ప్రజలు ఎటువంటి అపోహలు పడవద్దని అందరికీ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. దరఖాస్తు చేసుకోక పోయినా అర్హులైన వారి అందరికీ పథకాలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్ఐ లు రవికుమార్,రాజశేఖర్, ఎంపీవో శ్రీలక్ష్మి, కార్యాలయ సిబ్బంది,ఏవో బోయినపల్లి సాయి శివ, ఏఈవోలు,గ్రామ ప్రత్యేక అధికారులు,గ్రామ కార్యదర్శులు,తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది, ఇందిరమ్మ కమిటీ సభ్యులు,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ప్రభుత్వ పథకాలు.....

## -ఏకపక్షంగా లబ్ధిదారుల ఎంపిక....

## -పేరుకే గ్రామ సభలు... అధికారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల వ్యవహరిస్తున్నారు....

## -చింతకాని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పుల్లయ్య....

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**



ప్రభుత్వ పథకాలు కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అందుతున్నాయని అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులకు తొత్తులుగా మారారని పథకాలకు అర్హులను ఎంపిక చేసే విషయంలో అధికారుల పాత్ర ఏమీ లేదని పేరుకే గ్రామ సభలంటూ కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇచ్చిన పేర్లకే పథకాలు వర్తించేలా ఉన్నాయని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య అన్నారు. అర్హులందరికీ రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇల్లు ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ఎంపికలో పక్షపాతం చూపిస్తున్నారని అన్నారు. బుధవారం లచ్చుగూడెం గ్రామంలో మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు ఇంటి వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా పారదర్శకంగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క ఆయా శాఖల మంత్రులు అర్హులందరిని గ్రమ సభలలోనే ఎంపిక చేస్తామని బూటకపు మాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ నాయకులు అనర్హులను పథకాలకు ఎంపిక చేసే కార్యక్రమం జరుగుతున్నదని అలా జరిగితే చూస్తూ ఊరుకోమని ఎన్ని పోరాటలకైన సిద్ధమే అని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు మాజీ వైస్ ఎంపీపీ గురిజాల హనుమంతరావు యువజన విభాగం అధ్యక్షులు పిన్నెల్లి శ్రీనివాస్ పొట్ల సీతయ్య వెంకటేశ్వర్లు చింతాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో పాల్గొని ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల, లబ్ధిదారులకు పథకాల గురించి వివరిస్తున్న: పమ్మి అశోక్

**వైరాసూర్యమేజర్ న్యూస్:ు**



కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చాక మొట్టమొదటిగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ప్రధాన ఎజెండాగా తీసుకొని త్వరితగతిన అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలనే ఆలోచనతో ముందుకు పోతుందని, ఈరోజు ప్రజా పాలన గ్రామ సభల్లో ఎవరైతే లబ్ధిదారులు వచ్చారో వారందరికీ పథకాలు అందిస్తూ ఇంకా రానివారు ఎవరైనా ఉంటే అధైర్య పడకండి ఇది నిరంతర కార్యక్రమం అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రతి స్కీములను అందిస్తామని ఈ సభాముఖంగా భరోసా ఇస్తున్నాము.., తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే ప్రజలకు ఇళ్ళు, రేషన్ కార్డులు, అందిస్తుందని ప్రజాపాలన గ్రామ సభ ఏర్పాటు చేసి లబ్ధిదారుల పేరు ప్రకటించి ఘనత కాంగ్రెస్ పార్టీ కి దక్కుతుందని అన్నారు., గత బీఆర్ఎస్ కెసిఆర్ పరిపాలనలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అన్నాడు, ఒక్క ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదు, పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు ప్రజలకు ఉపయోగపడే ఏ ఒక్క పని కూడా చేయకుండా పదేళ్లు కాలయాపన చేసి రాష్ట్రాన్ని దోచుకున్నారు ఈరోజు కాంగ్రెస్ పార్టీ ఒక్క ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుంటే అది చూసి వార్వలేక గ్రామ సభలలో కొంతమంది గుత్తేదారులను పెట్టుకొని గొడవలకు దారితీస్తున్నారు తస్మాజాగ్రత్త అని ఈ సందర్భంగా బీఆర్ఎస్ గుత్తేదారులను హెచ్చరించినారు.. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ డా,, దారెల్లి కోటయ్య. గుగులోత్ రాము దీరావత్ వెంకటేశ్వర్లు, పమ్మి వెంకయ్య, కరిశ తిరుమలరావు, అధికారులు మున్సిపల్ కమిషనర్ చింతా వేణు, వార్డ్ ఆఫీసర్ గుగులోత్ రవి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఇంకా ఎన్నిసార్లు అప్లై చేయాలి

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



పథకాల కోసం ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారికి ఇబ్బందులు తప్పడం లేదు అని తిరుమలాయపాలెం టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాషబోయిన వీరన్న ఆగ్రహం వ్యక్తం సంక్షేమ పథకాలు ఎన్నో షరతులు పెడుతున్నారు ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్లుగా రైతులకు పూర్తి రుణమాఫీ చేయకుండా ఎగ్గొట్టారని విమర్శించారు పథకాల కోసం ప్రజా పాలనలో ఇంకా ఎన్నిసార్లు దరఖాస్తులు చేసుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలకు ఏడాది కింద దరఖాస్తు చేస్తే ఇప్పటికి దిక్కులేదు మళ్ళీ ఎన్నిసార్లు దరఖాస్తులు ఇవ్వాలి దరఖాస్తుల పేర్లతో డబ్బులు వృధా అవుతున్నాయని దరఖాస్తుల తోనే ప్రభుత్వం కాలయాపన చేస్తుందని అబద్ధపు పునాదులపై కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పాలనలో కూడా అబద్దాల పరంపర కొనసాగిస్తుంది. అప్పుడు అందరికీ పరమాన్నం పెడతామన్నారు ఇప్పుడు అందరికీ పంగనామాలు పెడుతున్నారు. రుణమాఫీ అయిందని రేవంత్ రెడ్డి హైదరాబాదులో చెప్తున్నాడు దమ్ముంటే ఇక్కడికి రా చూపెడతా ఎంతమంది కాలేదో వడ్డీతో సహా రెండు లక్షల రుణమాఫీ చేస్తానని ఇప్పుడు మిత్తి కట్టించుకొని పాక్షిక రుణమాఫీ చేస్తున్నారు రేవంత్ రెడ్డి మాటలు నీటి మూటలు దమ్ముంటే రేవంత్ రెడ్డి గ్రామసభలకు రావాలి పోలీసులను బట్టి నిర్బంధాల మధ్య గ్రామ సభలు నడిపిస్తున్నారు ఈ ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదు ఈ ప్రభుత్వానికి మోసాలు తప్ప నీతి నిజాయితీ లేదు రుణమాఫీ పై వైట్ పేపర్ రిలీజ్ చేయాలి వానాకాలం రైతుబంధు ఎప్పుడు వేస్తారో చెప్పాలి ఇచ్చిన మాట ప్రకారం 15000 రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ కార్యకర్తలు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తే తిరుగుబాటు తప్పదు అర్హులకు ఇల్లు ఇవ్వాలి అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఇద్దరు బిల్లు కలెక్టరుకు షోకాజ్ నోటీసులు

**సూర్య ప్రతినిధి ఖమ్మం**

ఆస్తిపన్ను వసూళ్లలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందుకు ఖమ్మం నగరపాలక సంస్థలో బిల్ కలెక్టర్లుగా పని చేస్తున్న ఏ. రమేష్ ,ఎం. శ్రీదేవి లకు కమిషనర్ అభిషేక్ అగస్త్య బుధవారం శ్రీముఖాలు జారీ చేశారు. ఆస్తి పన్ను వసూళ్లకు వారికి కేటాయించిన డివిజన్లో చాలా తక్కువగా వసూలు అవుతుండడంతో పన్ను వసూలు వేగవంతం చేయాలని ఉన్నత అధికారులు ఆదేశించినా వారు నిర్లక్ష్యం వహించి విధులు నిర్వహించడంలో నిర్లక్ష్యం వహించినందుకుగాను వారికి షోకాజ్ నోటీస్ ఇవ్వడం జరిగినది.

# రెండవ రోజు ప్రజపాలన గ్రామసభల్లో రసాభస



**అనర్హులను లబ్ధిదారుల జాబితాలో ఉంచారని సిపిఎం ఆగ్రహం**

**లబ్ధిదారులకే ప్రభుత్వ పథకాలని పేర్కొన్న అధికారులు**

**ప్రజా పాలన గ్రామసభను ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డిఓ మధు**

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** మండలంలో రెండవ రోజు ప్రజా పాలన గ్రామసభలు 8 గ్రామ పంచాయితీల్లో జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పథకాల లబ్ధిదారులను ఎంపిక కొరకు చేపట్టిన ప్రజాపాలన గ్రామసభలు రసాభస గా మారాయి. గుండెపుడి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు ప్రారంమైన గ్రామ సభలో అధికారులు గ్రామపంచాయతీ లోని వివిధ పథకాలకు సంభందించిన లబ్ధిదారుల జాబితాను చదివి వినిపించారు. సిపిఎం పార్టీ నాయకులు కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు పథకాల్లో అనర్హులను వివిధ పథకాలకు లబ్ధిదారుల జాబితాలో ఉంచారని, భూ స్వాములను ప్రభుత్వ పథకాలకు అర్హులుగా ఎలా ఎంపిక చేశారని అధికారులతో వాగ్వాదానికి దిగారు. దీంతో ప్రజా పాలన గ్రామసభలో గందరగోళం నెలకొంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హుల ఎంపిక జరగలేదని సభను అడ్డుకున్నారు. దింతో ఎంపిడిఓ కరుణాకర్ రెడ్డి, జూలూరుపాడు ఎస్సై బాధావత్ రవి సిపిఎం నాయకులు నచ్చచెప్పి ప్రయత్నం చేసారు. అనంతరం అధికారులు లబ్ధిదారుల జాబితాలో పేర్లు రాని వారి వద్ద నుంచి దరఖాస్తులను స్వీకరించారు. అన్నారుపాడు గ్రామంలో జరిగిన ప్రజా పాలన గ్రామసభను కొత్తగూడెం రెవిన్యూ డివిజనల్ అధికారి డి మధు ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలో జరుగుతున్న ప్రజా పాలన గ్రామసభ జరుగుతున్న తీరును పరిశీలించారు. అధికారులు ప్రకటించిన జాబితాలో పేర్లు రాని వారు గ్రామ సభలో దరఖాస్తులు ఇవ్వవలసిందిగా తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయని భరోసా కల్పించారు. ఎంపిడిఓ కరుణాకర్ రెడ్డి గుండెపుడి, సూరారం, మండల తహశీల్దార్ స్వాతి బిందు అన్నారుపాడు, కొత్తూరు,మండల వ్యవసాయ అధికారి దీపక్ ఆనంద్ వినోభనగర్, మాచిన పేట,ఎంపీఓ తులసీరామ్ కరివారిగూడెం, కొమ్ముగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయాలయాల్లో నిర్వహించారు. ప్రజా పాలన గ్రామ సభ కార్యక్రమంలో ఆయా పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన గ్రామసభల్లో రసాభాస







**అర్హత జాబితాలో తమ పేర్లు ఎందుకు లేవని అధికారులను నిలదీత**

**ఇంటింటి సర్వే చేసిన కార్యదర్శులు అనర్హులను ఎలా ఎంపిక చేశారు**

**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-** మండల పరిధిలోని నాలుగు గ్రామపంచాయతీలో బుధవారం ప్రజా పాలన గ్రామసభలు రసాభాసగా జరిగాయి. వెంకటాయతండ, తుంగారం, రేపల్లెవాడ, బెండలపాడు, పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించారు. ఆయా గ్రామపంచాయతీలో అర్హత పొందిన లబ్ధిదారుల జాబితా చదివి వినిపిస్తుండగా మహిళలు, గ్రామస్తులు, పెద్ద ఎత్తున, గొడవకు దిగారు. ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో తమ పేర్లు ఎందుకు లేవని కావాలనే తమ పేర్లు తొలగించారని తమకు సమాధానం చెప్పాలని తుంగారం గ్రామసభలో మహిళలు గొడవకు దిగారు. తుంగారం గ్రామంలో గొడవలు జరుగుతున్నాయని తెలుసుకున్న జూలూరుపాడు సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై శివరామకృష్ణ, తమ సిబ్బందితో వచ్చి మహిళలను నచ్చ చెప్పారు. పంచాయతీల ప్రత్యేక అధికారి జి వినయ్ మాట్లాడుతూ మీరు మళ్ళీ దరఖాస్తులు చేసుకోవాలని వాటిని తీసుకొని పై అధికారులకు పంపిస్తామన్నారు. బెండాలపాడు పంచాయితీలో చాలామంది పేర్లు రాలేదని ఎందుకు తమ పేర్లు రాలేదని గ్రామస్తులు అధికారులను నిలదీశారు. ఇందిరమ్మ ఇళ్ల అర్హత జాబితాలో కొందరు పూరి గుడిసెలో ఉంటున్న వారి పేరు కూడా రాలేదని. ఎందుకిలా చేశారని గ్రామస్తులు అధికారులను నిలదీశారు. ప్రత్యేక అధికారి బయ్యారం అశోక్ మాట్లాడుతూ మళ్లీ దరఖాస్తు ఇస్తే స్వీకరించి లబ్ధిదారులందరికీ వచ్చేలా చూస్తామన్నారు. వెంకటయతండా, రేపల్లెవాడ, గ్రామాల్లో కూడా ఇందిరమ్మ ఇళ్ల విషయంలో గొడవలుకు జరిగాయి. ప్రత్యేక అధికారులు శ్రీనివాస్, బి సంధ్యారాణి, ఎండి ఖాన్, మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు నిరంతర ప్రక్రియ అని మళ్లీ కూడా దరఖాస్తు చేసుకుంటే అర్హత కలిగిన వారందరికీ కూడా పథకాలు వర్తిస్తాయన్నారు.

## న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఘనంగా లెనిన్ శత వర్ధంతి సభ



**ఇల్లందు టౌన్ సూర్య( మేజర్ న్యూస్)-** న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో బుధవారం లెనిన్ శత వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జే సీతారామయ్య జిల్లా సహాయ కార్యదర్శి నాగేశ్వరరావు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరావు పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ విప్లవోద్యమంలో లెనిన్ అజేయుడని, లెనిన్ ప్రపంచంలో విప్లవం ఎలా తీసుకురావాలో అనేక రచనలు చేసి దేశ బహిష్కరణలకు గురై అనేక నిర్బంధాలను ఎదుర్కొని చరిత్రలో ఆజెయుడుగా నిలిచాడని వారు అన్నారు. కార్మికులతో ప్రజలతో విప్లవం ఎలా వస్తుందో అన్వయించి చెప్పగలిగిన గొప్ప నాయకుడని అన్నారు. మార్క్స్, ఎంగిల్స్ రాసిన రచనలను అన్వాయిస్తూనే తన సొంతంగా రాసిన రచనలతో అనేక విజయాలను సాధించిన చరిత్ర లెనిన్ కు ఉందని కొనియాడారు. లలెనిన్ లేకుండా విప్లవోద్యమాన్ని ఊహించుకోలేమని వారు అన్నారు. కార్మికుల సమస్యలపై ప్రజా సమస్యలపై ప్రజా ఉద్యమాలు ఎలా నిర్మించాలో తన రచనల ద్వారా వివరించారని అన్నారు.ఎన్నో దేశాలలో తన రచనలతో విప్లవాన్ని విజయవంతం చేపించి చూపించగలిగిన వ్యక్తి అని ఆయన అన్నారు.లెనిన్ మరణించి 100 సంవత్సరాలు అవుతున్న ఆయన రాసిన రచనలు ప్రపంచవ్యాప్తంగా ఇంకా విపరీతంగా ప్రాచుర్యం పొందుతున్నాయలన్నారు.ఈనాడు భారతదేశంలో విప్లవకారులను అణచి వేయడం కోసం అనేక మందిని ఊచకోత కోస్తున్నారని అన్నారు. కార్పొరేట్లకు ఖనిజ సంపదను అప్పగించడానికి అడ్డు వస్తున్న నక్సలైట్లను పేద ప్రజలను ఆదివాసీలను చంపుతున్నాంలన్నారు. ప్రభుత్వాలు ఎంత అనిచివేసిన అర్బన్ నక్సలైట్ల పేరుతో అరెస్టులు చేసిన ఉపా కేసులు పెట్టిన ఈ విప్లవోద్యమం ఆపడం ఎవరి తరం కాదలన్నారు. నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతం కావడం కోసం ఎన్నో సంవత్సరాలుగా ఎంతోమంది రక్త తర్పణ చేశాంలన్నారు.ఈ మారణ హెూమాలు నిర్బంధాలు కొత్త కాదన్నారు.మార్క్సిజం, లెనినిజం,మావో ఆలోచన విధానంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సిపిఐ (ఎం-ఎల్)న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.డి. రాసుద్దిన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కే. సారంగపాణి,సిపిఐ (ఎం-ఎల్)న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి పొడుగు నరసింహారావు,ఎన్డీ జిల్లా నాయకులు డి. ప్రసాద్,పూనెం రంగన్న,తోడేటి నాగేశ్వరరావు,, నరేష్,వాంకుడోత్ సరోజన,బచ్చలి సారన్న,ఆదిలక్ష్మి,మిడిదొడ్ల నాగేశ్వరరావు,సూర్ణపాక నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ట్రైటా ఆర్గనైజింగ్ సెక్రటరీగా గుండాల గురుకుల ప్రిన్సిపాల్ ఎన్నిక పట్ల హర్షం




**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-** ఈ నెల 20 తేదీన హైదరాబాదులో తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ అసోసియేషన్-ట్రైటా ఆర్గనైజింగ్ సెక్రటరీగా గుండాల కళాశాల ప్రిన్సిపల్ విప్పా సత్యనారాయణ, కేంద్ర కో-అప్టేట్ మెంబర్లుగా ఏ రామచందర్ రావు, కె సురేష్‌లు ఎన్నికయ్యారు. వారి ఎన్నిక పట్ల బుధవారం కళాశాల, పాఠశాల సహ అధ్యాపక, ఉపాధ్యాయ సిబ్బంది సన్మానంతో చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో అర్హులకు నిరాశ



**లబ్ధిదారుల ఎంపికలో అధికారుల వైఫల్యం**

**అర్హులైన దరఖాస్తు దారులందరికీ ప్రభుత్వ పథకాలు అందాలి**

**సిపిఎం మండల కార్యదర్శి యాసా నరేష్ డిమాండ్**

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామసభల్లో నేటి వరకు మండలంలో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా లేదని అంతా తప్పులు తడకలుగా ఎంపిక జరిగిందిందని సిపిఎం జూలూరుపాడు మండల కార్యదర్శి యాస నరేష్ అన్నారు.ఈ సందర్భంగా యాసా నరేష్ మాట్లాడుతూ గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామసభల్లో గందరగోళానికి గురవుతున్నారని,నిజమైన లబ్ధిదారుడికి అన్యాయం జరుగుతుందన్నారు.గత పది ఏళ్లుగా ప్రభుత్వానికి రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకున్న వేల కుటుంబాలకు నేడు నీరాశే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేసారు.ప్రభుత్వ అధికారులు గ్రామాల్లో లబ్ధిదారుల 10 నుండి 20 మంది పేర్లను చదివి జాబితాలో పేర్లు రాని వారి దరఖాస్తులు తీసుకోవడం, ప్రకటించిన జాబితాలోని అనర్హుల వివరాలు తెలపమని ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు.నేటి వరకు ప్రభుత్వం స్వికరించిన దరఖాస్తులను ఏ ప్రామాణికం ద్వారా చేపట్టిందో ప్రజల వివరించకుండా మొండిగా వ్యవహారిస్తుందన్నారు. నామమాత్రంగా కొన్ని పేర్లను ప్రకటించ చేతులు దులుపుకొని వెళ్లిపోతున్నారని అన్నారు.ప్రభుత్వ పథకాలు నిజమైన లబ్ధిదారుడికి అందని ద్రాక్ష గానే మిగిలిందని, రాష్ట్రంలో అధికారం మారిన ప్రజల జీవితాల్లో ఎటువంటి మార్పు లేదని ఆయన అన్నారు.అర్హత ఉన్న లబ్ధిదారులకు రైతు భరోసా,కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని నరేష్ హెచ్చరించారు.

## 22వ వార్డులో ప్రజాపాలన గ్రామ సభ



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన గ్రామ సభ కొత్తగూడెం పురపాలక పరిధిలోని 22వ వార్డు సఫాయి బస్తి కమ్యూనిటీ హాల్‌లో వార్డు కౌన్సిలర్ జయంతి మసూద్ అధ్యక్షతన బుధవారం జరిగింది.గ్రామ సభకు కొత్తగూడెం తహసీల్దార్ పి.పుల్లయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.తహసీల్దార్ పి. పుల్లయ్య ఇందిరమ్మ ఇళ్లు,కొత్త రేషన్ కార్డుల లబ్ధి దారుల జాబితా వార్డు ప్రజల సమక్షంలోప్రకటించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని జాబితా లో పేర్లు లేని వారు ఈ నెల 26 వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అర్హులైన వారికి తప్పకుండా న్యాయం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ తుకరాం, 3టౌన్ సీఐ శివప్రసాద్, ఇందిరమ్మ ఇళ్ల కమీటీ సభ్యులు అబ్దుల్ సలాం,అంతర్పుల కృష్ణ మాజి వార్డు కౌన్సిలర్ ఎస్కె మసూద్,అంగన్వాడీలు అరుణ, రమ, ఏ యన్ ఎం విజయ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఈనెల 31న ఇల్లందులో జరుగు రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

### టియూసిఐ షేక్ యాకుబ్ షావలి రాష్ట్ర అధ్యక్షులు




కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ ప్రగతిశీల కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్, టియుసిఐ అనుబంధం రాష్ట్ర కమిటీ సమావేశం, కొత్తగూడెం టియుసిఐ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ ప్రగతిశీల సింగరేణి, కాంట్రాక్ట్ కార్మికుల రెండవ మహాసభ ఈనెల 31న ఇల్లెందులో జరుగుతుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంవత్సరం దాటిన కాంటాక్ట్ కార్మికుల వేతనాలు పెంచలేదన్నారు.ఈ మహాసభలో సింగరేణి కాంట్రాక్టు కార్మికుల జీతాలతో పాటు పెనాల్టీలు సీఎం పిఎఫ్, సోలార్, కోల్ ట్రాన్స్పోర్ట్, తదితర, డిపార్టెంట్లలో, లాభాల వాటాతో పాటు ఇంకా డిపార్టెంట్లలో, మిగిలిపోయిన కార్మికులు ఇల్లందులోని కేటిసి, పార్కు కార్మికులకు ఇవ్వని లాభాల వాటాపై చర్చించి సింగరేణి, ప్రభుత్వం మీద ఒత్తిడి చేసేందుకు కార్మికులు ఈ మహాసభను జయప్రదం చేయాలని సింగరేణిలోని కాంట్రాక్టు కార్మికులందరికీ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఆర్ మధుసూదన్ రెడ్డి సిపై పుల్లయ్య సతీష్ చంద్రశేఖర్, జాన్, రాజశేఖర్, సంజీవరెడ్డి శరత్, వెంకట భాయ్, మూడ్ సంజీవ్, పాల్గొన్నారు. ద

## ముఖ్యమంత్రి గారు ....ఇదేనా మీ ప్రజాపాలనా....?

### పోలీసు పహారా మధ్య గ్రామసభలా....!



లక్ష్మీదేవి పల్లి,సూర్య(మేజర్ న్యూస్)- పోలీసుల పహారా మధ్య గ్రామ సభలు ఎందుకు నిర్వహిస్తున్నారు? ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా ఎందుకు వ్యవహరిస్తున్నారు..ఇదేనా మీ ప్రజా పాలన అని బిజెపి మండల అధ్యక్షులు మాలోత్ గాంధీ నాయక్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రారంభమైన గ్రామ సభల తీరును గురించి తెలుసుకున్న ఆయన ఈ మేరకు ప్రకటన లో స్పందించారు. ముఖ్యమంత్రి, మంత్రులు పాలన గాలికి వదిలేసి విదేశాల్లో తిరుగుతుంటే గ్రామ సభలు పోలీసుల కనుసన్నల్లో జరపడం చేత కాని ప్రభుత్వ పాలనకు నిదర్శనమని విమర్శించారు. హామీలపై నిలదీస్తున్న ప్రజలను ప్రభుత్వ ఆదేశాలతో పోలీసులు భయ భ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. గ్రామ సభల్లో పాల్గొన్న అధికారులను.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై ప్రజలు నిలదీస్తూ నోటి కొచ్చినట్లు తిడుతున్నారని ఆరోపించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో సిపిఐ, కాంగ్రెస్ నాయకులకే పెద్దపీట వేస్తున్నారంటూ జనం ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎక్కడిక్కడ నిలదీస్తున్నారన్నారు. గ్రామ సభల్లో ప్రజల వ్యతిరేకత చూశాక ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎంత ఆగ్రహంగా ఉన్నారో తేటతెల్లమైందన్నారు. ఆరు హామీల్లో రైతు రుణమాఫీ ఇప్పటికే పూర్తిగా అమలు చేయలేదని, అమలు చేయనప్పుడు హామీలు ఇవ్వడం ఎందుకని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఏ పథకం పెట్టిన అందులో లాబింగ్ లే ఉంటాయి తప్ప ప్రజలకు న్యాయం జరగదని ఎద్దేవా చేసారు. రేషన్ కార్డు ఇవ్వడానికి కూడా ఇబ్బంది ఎందుకు, పేదలకు బియ్యం కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని, ఇల్లులు ఇవ్వడానికి కూడా ఇబ్బంది ఉందని. దింట్లో కూడా కేంద్ర ప్రభుత్వం వాటా కూడా ఉందని పేర్కొన్నారు.నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేసారు.

## ఫలించిన ఐఎన్‌టీయుసి కృషి

### ఓవర్ మెన్ వెబ్ కౌన్సిలింగ్ నిలిపివేత



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)- సింగరేణి సంస్థలో 2016, 2017 లో అపాయింట్మెంట్ అయిన జె మెట్ లను 2023 మార్చ్,సెప్టెంబర్‌లో ఇవ్వవలసిన 350 పైచిలుకు ఓవర్ మెన్ ప్రమోషన్లు ఇవ్వకుండా ఇప్పుడు తూ తూ మంత్రంగా 160 ప్రమోషన్స్ ఇచ్చి అందులో కూడా ప్రమోషన్స్ డేట్స్ మార్పి ఎటువంటి సెట్లింగ్ అలవెన్సు,గ్రేడ్ ప్రమోషన్ లేకుండానే వెబ్ కౌన్సిలింగ్ ఈ నెల 23న నిర్వహించుటకు సింగరేణి యాజమాన్యం సర్కులర్ ఇచ్చారు. కేజీఎం ఏరియా లోని కాబోయే ఓర్ మెన్ లు అందరు కలసి సింగరేణిలో వాస్తవ ఖాళీలను భర్తీ చేయాలనీ, ఏరియాలలో పనిచేస్తున్న వారికీ అదే ఏరియా లోనే ప్రొమోషన్స్ ఇవ్వాలని, సీనియర్ జూనియర్ సమస్య రాకుండా అందరికి ఒకే ఇయర్ లో ప్రమోషన్ ఇవ్వాలని కేజీఎం ఏరియా ఐఎన్ టీయుసి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగినది. స్పందించిన రజాక్ ఈ విషయాన్నీ ఐఎన్ టీయుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్‌కి వినతి పత్రం ద్వారా తెలియపర్చి, జనక్ ప్రసాద్ డైరెక్టర్ పా,జీఎం పర్సనల్ ల కు వివరించి వెబ్ కౌన్సిలింగ్ ను నిలిపివేయించడం జరిగినది. ఈ క్రమంలో బుధవారం వెబ్ కౌన్సిలింగ్ ను వాయిద వేయించడానికి సహకరించిన డైరెక్టర్ పా వెంకటేశ్వర్ రెడ్డి, జీఎం పర్సనల్ కవిత నాయుడు, ఐఎన్‌టీయుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, జీఎం సాలెం రాజు, వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ లకు మైనింగ్ స్టాఫ్, కాబోయే ఓర్ మెన్ లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కృతజ్ఞతలు తెలిపిన వారిలో జి. నవీన్, బండి సాయి, డి. శివ, గౌతమ్, పృధ్వి, మూడ్ వెంకటేష్, జుబేర్,సతీష్,ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి

### భూక్యా రమేష్ డిమాండ్

### అధికారులను నిలదీసిన సీపీఎం నేతలు

### 35 వార్డులో ప్రజా ప్రతినిధులపై, అధికారులపై తిరగబడ్డ ప్రజలు





### పోలీసులతో నడిచిన ఇందిరమ్మ సభ

కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)- స్థానిక 35 వ వార్డులో ప్రారంభమైన ఇందిరమ్మ ఇల్లు ప్రజలకు కేటాయింపుల అవకతవకలు జరిగాయని ఉన్నవారికి ఇల్లు వచ్చాయని లేనివారికి అర్హత ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని వెంటనే విచారణ జరిపి అర్హులైన వారికి కేటాయించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ అధికారులను డిమాండ్ చేశారు. కొత్తగూడెం పట్టణంలో 35వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు తదితర సమస్యలపై స్పష్టమైన హామీ ఇవ్వాలని దరఖాస్తుదారులకు జాబుతారీతనంగా రసీదులు ఇవ్వాలని రమేష్ డిమాండ్ చేశారు. పేద ప్రజలు అర్హులైన ప్రజలు దరఖాస్తు చేసుకున్న సంక్షేమ పథకాలు వారికి దక్కుతాయన్న ఆశతో వేయికళ్లతో ఎదురుచూస్తున్న ఇందిరమ్మ సభల్లో అర్హులైన పేదలకు నిరాశ మిగిలిందని అక్రమాలు చోటు చేసుకున్న నేపథ్యంలో విచారణ చేపట్టాలని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇల్లు కేటాయింపులో పారదర్శకత లోపించిందని ,అర్హులైన వారికి కాకుండా అనర్హులకు కూడా ఇందిరమ ఇండ్లు మంజూరు అయ్యాయని ,అర్హత కలిగిన వారికి రేషన్ కార్డులు రాలేదని, రేషన్ కార్డులలో కుటుంబ సభ్యుల పేర్లు నమోదు కాలేదని, ఇందిరమ్మ ఇల్లు దరఖాస్తు చేసుకోవాలంటే రిజిస్ట్రేషన్ పట్టా ఉండాలని, పట్టా లేకుంటే ఇందిరమ్మ ఇండ్లు రాదని, అనేక సమస్యలు ప్రజలు ఎదుర్కొంటున్నారని వాటికి సరైన సమాధానం ఇవ్వలేక అధికారుల వద్ద స్పష్టత లేకపోవడం వల్ల ఇందిరమ్మ సభ అంతా గందరగోళంగా మారి స్పష్టత లోపించిందని విమర్శించారు. నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు రాకపోతే వెంటనే విచారణ చేపడతామని రాని వారు కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ రవీందర్ సిపిఎం నేతలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఎం నాయకులు ఎన్ఎస్ రాజు,హరి, గిరి ప్రసాద్, బన్సీలాల్, సునీల్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో కార్మికుల సొంతింటి పథకం అమలు చేయాలి

### ఎమ్మెల్యే కూనంనేనికి వినతిపత్రం అందజేసినసిఐటియు బృందం



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)- సింగరేణి కార్మికుల చిరకాల కోరిక నెరవేర్చాలని సొంతింటి పథకం సింగరేణిలో అమలుకు ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావుని క్యాంపు కార్యాలయంలో సిఐటియు బృందం బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ - సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇందుకు సంబంధించిన వివరాలను తెలిపారు.సింగరేణి కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలను అందరిని కలిసి వినతిపత్రం సమర్పిస్తున్నామని, ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని కోరారు. సొంతింటి పథకం అమలు చేస్తే సంస్థకే ఆర్థిక భారం తగ్గుతుందని, సింగరేణి పేరు దేశ వ్యాప్తంగా గుర్తింపు నెలకొంటుందన్నారు. ఒక దెబ్బకు రెండు పిట్టలు అనే చందంగా పెర్క్స్ పై ఇన్ కం టాక్స్ సమస్య కూడా పరిష్కరించ బడుతుందని తెలిపారు. కార్మికుల్లో మంచి స్పందన ఉందని ,గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ప్రభుత్వ ప్రతినిధులు కూడా హామీ ఇచ్చారన్నారు.ఈ పథకం అమలు చేస్తే ప్రభుత్వం కూడా లాభం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు కార్యదర్శులు గాజుల రాజారావు, విజయగిరి శ్రీనివాస్, వై వెంకటేశ్వరరావు, ఎలగొండ శ్రీరామమూర్తి , సూరం అయిలయ్య, గడల నరసింహారావు, కే సమ్మయ్య, నాజర్ , మహ్మద్ అలీ, లక్ష్మీనారాయణ ,అప్పారావు, ఎంఎస్ ప్రకాష్, బిక్కు లాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేయాలి

### సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు.



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేయాలని కోరుతూ కేటీపీఎస్ జేఏసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న కార్మికులకు సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ ట్రాన్స్కో జెన్కో లలో 20వేల మందికి పైగా ఆర్టిజన్ కార్మికులు పనిచేస్తున్నారని వారి విద్యా అర్హతలను బట్టి కన్వర్షన్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కన్వర్షన్ చేయడం వలన విద్యుత్ సంస్థలపై పెద్దగా ఆర్థిక భారం పడదని, ఐనా కూడా రాష్ట్ర ప్రభుత్వానికి ఏమి పట్టనట్లు వ్యవహరిస్తోందని విమర్శించారు. కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరారు. 20వేల మంది ఆర్టిజన్స్ విషయంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం లాగానే ఈ ప్రభుత్వం కూడా వ్యవహరించడం బాధాకరమని అన్నారు. కన్వర్షన్ ఇచ్చి ఈ కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు . విద్యుత్ సంస్థలకు గుండెకాయ లాంటి ఆర్టిజన్స్ ఉద్యోగులు ఉంటే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుల ఉచిత విద్యుత్తు, గృహ జ్యోతి లాంటి పథకాలతో ప్రభుత్వానికి మంచి పేరు వచ్చిందనీ, ఆ పథకాలను వినియోగదారులకు అందించడంలో ఆర్టిజన్ కార్మికులదే కీలక పాత్ర అని అన్నారు. సంస్థ కోసం ప్రాణాలు కోల్పోతున్నది కూడా ఆర్టిజన్ కార్మికులేనని తెలిపారు. అందుకే విద్యార్హతలను బట్టి చదువుకు తగ్గ పోస్టులు ఇవ్వాలని, స్టాండింగ్ ఆర్డర్స్ ప్రకారం ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఆర్టిజన్ కి ఇంక్రిమెంట్ గ్రేట్ ప్రమోషన్ కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కానీ ఇంతవరకు ఏది ఇవ్వలేదని, ఆర్టిజన్స్ పట్ల యాజమాన్యానికి ఇంత నిర్లక్ష్యం ఎందుకని ప్రశ్నించారు. పని చేయించడానికి ఉన్న శ్రద్ధ ఇంక్రిమెంట్లు పై ఎందుకు లేదని అన్నారు. కార్మికులలో కన్వర్షన్ చేయకుంటే ఆర్టిజన్స్ కు అండగా సిపిఎం పార్టీ ప్రత్యక్షంగా, పరోక్షంగా పోరాటాలకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు అంకిరెడ్డి నరసింహారావు శ్రీనాథ్, కార్మికులు పాల్గొన్నారు.

## భూమిలేని నిరుపేదలకు రూ 12 వేలు ఇవ్వాలి

### సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు బద్రు నాయక్



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- ఉపాధి హామీ పనులతో సంబంధం లేకుండా భూమిలేని నిరుపేదలకు రూ 12 వేలు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింపచేయాలని సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు గుగులోత్ బద్రు నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం పాల్వంచ మండలం పాండురంగాపురం లో సమావేశం నిర్వహించడం జరిగింది. ఇందిరమ్మ ఇండ్లు నిజమైన లబ్ధిదారులు బాధితులకు ఇవ్వాలని కోరారు. రేషన్ కార్డులు మంజూరు చేయాలని, వృదులకు, వికలాంగులకు, వితంతువులు, పెంచిన ఆరు గ్యారెంటీలో భాగంగా పెన్షన్ ఇచ్చిన ఈ నెల నుండి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ పథకం నిరంతర ప్రక్రియ కొనసాగింపుగా చేయాలని తెలిపారు.